# పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలి

## దళిత ప్రజాసంఘాలు విజ్ఞప్తి



జాషువా విగ్రహం వద్ద నినదిస్తున్న దళిత నాయకులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మహాకవి గుర్రం జాషువా 130 వ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరు పెట్టాలని ప్రజా సంఘాల నాయకులు ఆదివారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజాసంఘాల నాయకులు ప్రధాన సెంటర్లోని జాషువా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను దేశానికి చాటిచెప్పిన కవి గుర్రం జాషువా అని, సమాజంలోని అసమానతలను అంటరానితనాన్ని కుల నిర్మూలించడానికి కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని సమాజాన్ని మేల్కొల్పిన విశ్వ నరుడు గుర్రం జాషువా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన బీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి , శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, బీసీ సంఘం అధ్యక్షురాలు జ్యోతి, జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు, రజక వృత్తిదారుల సంఘం డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య, ఇరువంటి శ్రీనివాసులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# 30వ వార్షికోత్సవ బతుకమ్మ ఉత్సవాలు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని స్థానిక షరాబు బజార్‌లో 30వ వార్షికోత్సవ బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పోలిశెట్టి సుశీల ఆధ్వర్యంలో సంతానగిరి బతుకమ్మ ఉత్సవాల పేరుతో మూడు దశాబ్ధాలుగా జరుగుతున్నాయి. ఉత్సవాల నేపథ్యంలో ప్రతి రోజు మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ , కోలాట ప్రదర్శనలు చేశారు. చివరిరోజైన విజయదశమి సాయంత్రం మహిళలు బతుకమ్మలను నమజ్జనం చేయటంతో ఉత్సవాలు ముగుస్తాయి. షరాబుబజార్ విద్యుత్ దీపాలతో అలంకరించారు. బతుకమ్మ ఉత్సవాలను తిలకించేందుకు మహిళలు పెద్దఎత్తున తరలి రావటంతో ఆవీధి భక్తులతో కిక్కిరిసిపోతుంది.



బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్న మహిళలు

## ఆవోపా ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ



మెరిట్ విద్యార్థులతో ఆవోపా నాయకులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మాచర్ల ఆవోపా ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్ మీడియట్‌లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు పంపిణీ కార్యక్రమం ఆదివారం స్థానిక పల్నాడు జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, చదువుతున్న పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్యులు ప్రస్తుతం అన్నిరంగాల్లో ముందుకుదూసుకుపోతున్నారని అన్నారు. ఆవోపా అధ్యక్షులు, ఉపాధ్యాయులు జెవియస్ ప్రసాద్ మాట్లాడుతూ రెండు దశాబ్ధాలుగా మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సలహాలను అందించేందుకు సిద్ధమని చెప్పారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి తుమ్మెపల్లి సాంబశివరావు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, ఫాస్ట్ రోటరీ క్లబ్ అధ్యక్షులు మేడం నాగేశ్వరరావు, సీనియర్ ఆవోపా నాయకులు రంగా లక్ష్మీనారాయణ, టంగుటూరి ఈశ్వరయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై మెరుపు దాడి చేసిన ఎస్ఐ టి శివరామకృష్ణ

**యడ్లపాడు సెప్టెంబర్ 28 లక్ష్యం న్యూస్**
మండల పరిధిలోని దింతెనపాడు గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి. ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపిన సమాచారం మేరకు దింతెనపాడు గ్రామంలో అక్రమంగా జరుగుతున్న కోత ముక్క ఆడుతున్నారన్న ప్రత్యేక సమాచారం ఆధారంగా దాడి నిర్వహించామని ఈ దాడిలో మొత్తం 6 మందిని పట్టుకొని వారి వద్ద నుండి రూ.5,200/- నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ టి శివరామకృష్ణ హెచ్చరించారు. ఈ దాడిలో చేసిన సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ దత్త సాయి సన్నిధిలో షిరిడి సాయి 190 పుట్టినరోజు వేడుకలు

### ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీ పత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట సెప్టెంబర్ 28 లక్ష్యం న్యూస్**
ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా 190వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగినాయి. అనంతరం సామూహిక లలితా సహస్రనామ పారాయణ, షిరిడి సాయి చాలీసా పారాయణం జరిగింది. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక పూజల లో పాల్గొని బాబా 190 వ జన్మదిన కేకును కట్ చేసి ప్రత్యేక హారతులు సమర్పించారు, ఆయన మాట్లాడుతూ సద్గురు షిరిడి సాయి నాథుడు అని కులమతాలకు అతీతంగా షిరిడి సాయి ని పూజిస్తారని గొప్ప జ్ఞాన స్వరూపుడు అని ఆయన పూజ చేయడం వలన సకల శు భాలు కలుగుతాయని చెప్పారు, అనంతరం ట్రస్టు చైర్మన్ డాక్టర్ పూసపాటి బాలాజీ మాట్లాడుతూ సాయి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని దసరా నవరాత్రి ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటలకు సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక కుంకుమ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని దసరా నవరాత్రుల్లోనే బాబా పుట్టినరోజు రావడం విశేషమని అటువంటి పర్వదినానలో సద్గురును పూజించడం సర్వులకు శ్రేయోదాయకమని చెప్పారు, జ్ఞానులకు కులమతా లు ఉండవని వారి దృష్టిలో అందరూ సమానమేనని తెలియజేశారు, అనంతరం నీరుమళ్ళ కాశీ విశ్వనాథం జ్ఞాపకార్థం వారి కుమారుడు సుబ్బారావు ఆర్థిక సహకారంతో అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కరిముల్లా, పదవ వార్డ్ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి,పట్టణ ఆర్యవైశ్య ప్రతినిధులు అయినవోలు హనుమంతరావు తిమ్మాపురం గ్రామ ప్రతినిధి పావులూరు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# దసరా, దీపావళి సందర్బంగా నందిగామ లో కబడ్డీ పోటీలు

ఎన్టీఆర్ జిల్లా నందిగామ ముక్కపాటి కాలనిలో దసరా, దీపావళి పండుగలు పురస్కరించుకొని ముక్కపాటి కాలనీ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు ప్రభుత్వవిప్, స్థానిక ఎం ఎల్ ఏ తంగిరాల సౌమ్య ప్రారంభించారు ఈ కార్యక్రమం లో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఏచురి రాము, ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్షినారాయణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్, శ్రీనివాసచారిపాల్గొన్నారు. దేవరకొండ విజయమ్మ 9 వార్డు ఇంచార్జి, అద్దంకి నాని, , అద్దంకి చందు, అత్తోటి ప్రవీణ్, ఇంద్రకంటి రాజశేఖర్, దారెల్లి ప్రసాద్ రావు,ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.





## వైసీపీ కార్యకర్తల రక్షణ కవచమైన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించిన డాక్టర్ భార్గవరెడ్డి

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 28(లక్ష్యం న్యూస్):**
వైసీపీ కార్యకర్తల రక్షణ దిశగా జగనన్న ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల భార్గవరెడ్డి. సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ స్కానర్ను ఆవిష్కరించిన నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భవిష్యత్తులో న్యాయం చేసేందుకు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఈ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను ప్రారంభించారని, అధికారులు వైయస్సార్సీపి వారిపై అధికారాన్ని దుర్వినియోగం చేస్తే ఈ డిజిటల్ బుక్ లో ధ్రువీకరిస్తే జగనన్న అధికారంలోకి వచ్చిన వెంటనే వారిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటారని ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఒక రక్షణగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసిందని, రెడ్బుక్ అంటే పోలీస్ డిపార్ట్మెంట్ వారిని వారికి అనుకూలంగా మలుచుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అన్యాయంగా కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మొట్టమొదటిసారిగా నాపై కేసు పెట్టారని, పోలీసు వారిని కేసు వివరణ అడగ్గా జండా కర్రలను ఆయుధాలుగా పెట్టుకున్నారని పోలీసులు తెలిపారని, ఇటీవల కుంకలగుంట గ్రామంలో వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో రోడ్డుమీద కుంకుమ పడిందని కేసు పెట్టారని, కూటమి నాయకుల దౌర్జన్యాలకు గురైన ప్రతి వైసీపీ కార్యకర్తకు రేపు జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తారని తెలియజేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మనందరం కలిసికట్టుగా పనిచేసి కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల,గ్రామ, వార్డు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ భార్గవరెడ్డి తదితర నాయకులు

# “ప్రాణాలను కాపాడే పోలీసు - నందిగామ ఎస్సై అభిమన్యు”

నందిగామ టౌన్ బైపాస్ రోడ్డులోని వై-జంక్షన్ వద్ద ప్రజల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో ఒక మంచి పని ని నందిగామ పోలీస్ స్టేషన్ ఎస్సై అభిమన్యు గారు చేపట్టారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారికి సంబంధించిన ఫ్లైఓవర్ పనులు ఇంకా పూర్తికాకపోవడంతో వాహనదారులు సర్వీస్ రోడ్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఈ సర్వీస్ రోడ్లపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారి, వాహనదారుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే స్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించిన ఎస్సై అభిమన్యు గారు గతంలోనే నేషనల్ హైవే అధికారులు, టోల్ గేట్ వారికి పలు మార్లు తెలియజేసినా సరైన చర్యలు తీసుకోకపోవడంతో, వారం రోజుల క్రితం ఆయన స్వయంగా ముందుకు వచ్చి గుంతలను పూడ్చించారు. అదే సేవా దృక్పథంతో, ఈరోజు (28-09-2025) ఆయన పర్యవేక్షణలో రెండు వైపుల సర్వీస్ రోడ్లలో ఉన్న లోతైన గుంతలను గ్రావెల్ వేసి రోడ్ డ్రోజర్ సహాయంతో సరిచేసే విధంగా తాత్కాలిక రిపేర్ పనులు చేపట్టించారు. ఇది పోలీసు శాఖ బాధ్యత కానప్పటికీ, ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకూడదన్న ఆలోచనతో మాత్రమే ఈ చర్య చేపట్టినట్లు ఎస్సై అభిమన్యు గారు తెలిపారు. అలాగే, ఈ పనిలో హైవే కాంట్రాక్టర్ సహకారం కూడా తీసుకున్నట్లు ఆయన వివరించారు. ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా చేసిన ఈ కృషి పట్ల నందిగామ ప్రజలు, ప్రయాణికులు ఆయనను హృదయపూర్వకంగా ప్రశంసిస్తున్నారు. “ప్రజా సేవే పరమాధికారం” అన్న ఆత్మతో పని చేసే పోలీసు అధికారి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.



# పిసిసి అధ్యక్షురాలు షర్మిల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండించిన.... బిజెపి

**గుంటూరు సెప్టెంబర్ 28(లక్ష్యం న్యూస్)::**
పిసిసి అధ్యక్షురాలు షర్మిల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.. బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ హిందువుల మనోభావలతో షర్మిలమ్మ ఆటలాడుతుంది. షర్మిలమ్మ మాట్లాడే మాటలకు అర్థం ఉందా దళితవాడల్లో దేవాలయాలు ఎవరు కట్టమన్నారంటూ మాట్లాడటంపై జయప్రకాష్ నారాయణ తీవ్రంగా ఖండించారు. ఇలా హిందువులపై ఇష్టానుసారంగా ప్రవర్తించ బట్టే కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిరస్కరించారు అన్న సంగతి గుర్తుంచుకోవాలి. ముస్లింలు కట్టిన మసీదులు, క్రిస్టియన్ చర్చిలు కడితే మాట్లాడటం చేతకాని నువ్వు కూడా హిందూ దేవాలయాలపై మాట్లాడం సిగ్గుచేటన్నారు. టీటిడి దేవాలయం నిధులు దుబారా చేస్తున్నారని విమర్శించారు. హిందూ దేవాలయాలపై షర్మిల మాట్లాడటం చూస్తే హిందువుల మనోభావలపై దెబ్బతీసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి దళిత వాడల్లో హిందూ దేవాలయాల కట్టడం నిషేదామా అని ప్రశ్నించారు. తిరుమల దేవస్థానంలో హిందువులు ముడుపులు వేస్తే వాటితోనే హిందూ దేవాలయాల కోసం కట్టడం నేరమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచక హిందుత్వ కార్యక్రమాలు ప్రజలు మరచి పోయారా అని గుర్తు చేశారు. క్రిస్టియన్ మతం ఆచరించే షర్మిల కూడా హిందూ మతం గురించి మాట్లాడటం దారుణం. ఇలాంటి వ్యాక్యలు తక్షణమే షర్మిల వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల పన్నులతో నడిపే ప్రభుత్వానికి హిందువుల ముడుపులతో సేవచేసే ధార్మిక సంస్థలకు తేడా తెలుసుకొని మాట్లాడాలి.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గురించి మాట్లాడే హక్కు షర్మిలకు లేదు.




### వ్యవస్థల సక్రమ నిర్వహణ...

# సంస్కరణల అమలుతో ప్రజలకు లబ్ది

(మొదటిపేజీ తరువాయి )
అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపులు నింపుతున్నాం. మరే ఇతర రాష్ట్రంలోనూ ఇవ్వనన్ని పెన్షన్లు ఏపీలోనే ఇస్తున్నాం. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పంకు నీళ్లు ఇచ్చాం. పోలవరం పూర్తి చేస్తున్నాం. ఇతర సాగునీటి ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నాం. ఏటా 6 వేల టీఎంసీలు నీళ్లు సముద్రం పాలవుతున్నాయి. ఒకరోజు సముద్రంలో కలిసే నీటిని ఉపయోగించుకుంటే కరవు అనేది లేకుండా చేయొచ్చు. రోజుకు 150 టీఎంసీల చొప్పున నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. ఇవన్నీ ప్రజలకు వివరించాలి. ఇదే కాకుండా.. అక్టోబర్ నెల 4వ తేదీన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఈ పథకాన్ని వర్తింప చేస్తున్నాం. ప్రతి లబ్దిదారునికి రూ. 15 వేలు ఇస్తున్నాం. ఇవన్నీ ప్రజలకు వివరించాలి.” అని సీఎం తెలిపారు.

**ఏ ఎన్నికలొచ్చినా కూటమే గెలవాలి**

“ప్రజలకు మేలు చేసేలా చాలా పథకాలు అందిస్తున్నాం. నిత్యం పేదల గురించే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకు వివరించాలి. నేతలు మొదలుకుని.. కార్యకర్తల వరకు నిత్యం ప్రజల్లో ఉండాలి. ప్రభుత్వం చేసే సంక్షేమాన్ని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. మంచి చెడు విడమరిచి చెప్పగలగాలి. వారి కష్ట-నష్టాల్లో నేతలు భాగం కాగలిగితే.. వాళ్లు సుఖ సంతోషాలతో ఉన్నప్పుడు కూడా మనల్నే గుర్తుంచుకుంటారు. ఏ ఎన్నిక వచ్చినా.. ఏ స్థాయి ఎన్నిక వచ్చినా... కూటమి పార్టీలదే గెలుపు అన్నట్టుగా ఉండాలి. ఎన్నికల సమయంలోనే వెళ్తే ప్రజలూ మెచ్చరు. మనం ఏ పని చేసినా ప్రజామోదం ఉందా..? లేదా..? అనేది చూసుకోవాలి. కార్యకర్తలు, నేతలు ప్రజలతో మంచిగా ఉంటే.. పార్టీకి మంచి మైలేజ్ వస్తుంది. ప్రభుత్వ కార్యక్రమాల అమలు మీద అనునిత్యం ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం.. అదే విధంగా నేతల పని తీరు మీదా ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటున్నాం. మంచి చేస్తే మరింత ప్రోత్సహిస్తా. పార్టీ, ప్రజల కోసం పని చేసేవారే నాకు దగ్గరవుతారు... మాటలు చెప్పి కాలక్షేపం చేసేవారికి నా దగ్గర స్థానం లేదు.” అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**తప్పుడు ప్రచారమే వైసీపీ ఆచారం**

“రాష్ట్రంలో ప్రభుత్వంపై ఫేక్ ప్రచారం చేయడమే వైసీపీ పనిగా పెట్టుకుంది. తప్పుడు పోస్టులు పెడుతూ తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి పంపుతున్నారు. వాళ్లు పెట్టే ఒక్క పోస్టుకూ ఆధారం ఉండదు. వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారు. వైసీపీ నుంచి గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారు...మండలిలో మాత్రం రకరకాల డ్రామాలు ఆడాతున్నారు. ప్రభుత్వం చేసే మంచి పనినే కాదు.. వైసీపీ చేసే దుష్ప్రచారాలను.. డ్రామాలను కూడా ప్రజలకు వివరించాలి. ఈ బాధ్యతను నేతలు, కార్యకర్తలు తీసుకోవాలి.” అని ముఖ్యమంత్రి చెప్పారు.

# సినిమా వాళ్లని వైయస్ జగన్ అవమానించలేదు

**హైదరాబాద్:సెప్టెంబర్ 28(లక్ష్యం న్యూస్)::**
రీసెంట్‌గా అసెంబ్లీ సాక్షిగా నటుడు బాలకృష్ణ.. చిరంజీవిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విషయమై వెంటనే చిరంజీవి కూడా ఘాటుగా స్పందించారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో చిరంజీవి %జం% బాలకృష్ణ అన్నట్లు సాగుతోంది. ఇప్పుడు ఈ వివాదంపై ప్రముఖ నటుడు దర్శక నిర్మాత ఆర్. నారాయణమూర్తి స్పందించారు. గత ప్రభుత్వం.. సినిమా వాళ్లని అస్సలు అవమానించలేదని కుండబద్దలు కొట్టారు. ‘ఏపీ అసెంబ్లీలో బాలకృష్ణ కామెంట్స్‌పై చిరంజీవి స్పందన 100 శాతం నిజం. జగన్‌ని కలిసిన వాళ్లలో నేను కూడా ఉన్నాను. జగన్ గవర్నమెంట్ ఎవరినీ అవమానించలేదు. చిరంజీవి ఆధ్వర్యంలో మేము జగన్‌మోహన్‌రెడ్డి గారిని కలిసినప్పుడు ఆయన ఎంతో గౌరవం ఇచ్చారు. గత గవర్నమెంట్ చిరంజీవిగారిని అవమానించారనే ప్రచారం తప్పు. గత గవర్నమెంటు మా సినిమా వాళ్లని అవమానించలేదు. చిరంజీవి గారు నాకు స్వయంగా ఫోన్ చేశారు అది ఆయన సంస్కారం. అందరూ చిరంజీవి నివాసంలో కలిశాం. అనంతరం పరిశ్రమ పెద్దగా చిరంజీవి.. జగన్‌తో మాట్లాడారు“చిరంజీవి వల్లే ఆ రోజు సమస్య పరిష్కారం అయింది. ఇంకా ఇండస్ట్రీలో ఉన్న సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతున్నాను. నేను బాలకృష్ణ గురించి మాట్లాడదల్చుకోలేదు. సినిమా టికెట్ ధరలు పెంచకూడదు. సామాన్యుడికి కూడా వినోదాన్ని పంచేది కేవలం సినిమా మాత్రమే. అలాంటి సినిమా టికెట్ ధరలు పెంచితే సామాన్యుడు ఇబ్బంది పడతాడు. ఆ రోజు మమ్మల్ని జగన్ ఎంతో గౌరవించారు’ అని ఆర్.నారాయణ మూర్తి క్లారిటీ ఇచ్చారు



# జీవిత సత్యాన్ని చాటి చెప్పే రచయిత రామకృష్ణ పుస్తకాలు




ప్రపంచవ్యాప్తంగా 160 భాషల్లో రిలీజ్ అయిన అవతార్ సినిమాకు డబ్బింగ్ చెప్పిన ఏకైక వ్యక్తి అవసరాల శ్రీనివాస్

## ప్రజలలో ఐక్యత నశిస్తే జాతి పడిపోతుంది

సూర్యదేవర రామకృష్ణ రచనలను ఆవిష్కరించిన అవసరాల శ్రీనివాస్ నేటి ఆధునిక యుగంలో సమాజానికి కావలసినటువంటి పంచామృతాలు వంటి ఐదు పుస్తకాలు రచించిన సూర్యదేవర రామకృష్ణ అభినందనీయులని ప్రముఖ సినీ నటులు, దర్శకులు,రచయిత డబ్బింగ్ ఆర్టిస్ట్ అవసరాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక రామకృష్ణ ప్లాజాలో ప్రముఖ పారిశ్రామికవేత్త, రచయిత సూర్యదేవర రామకృష్ణ రచించిన మానవత్వం వర్సెస్ దేవుడు, నేటి రాజకీయాలు ఐక్యతకు విఘాతం, అవసరానికి మించి తినడం ఆధునిక మనిషి దుస్థితి, మనశ్శాంతి, దేవుని పూజలు హంగులు ఆర్భాటాలు వంటి ఐదు పుస్తకాలను అవసరాల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిదాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో రచయిత సూర్యదేవర రామకృష్ణ మాట్లాడుతూ ఈరోజు ఈ ఐదు పుస్తకాలన్నీ రాయడానికి ఉన్నటువంటి లక్ష్యం ఏమిటంటే ఈరోజు సమాజం ఒక దశకు చెడిపోతుందన్నటువంటి భావం నాలో ఉన్నటువంటి ఆవేశాన్ని బయటికి చెప్పాలంటే అది పుస్తక రూపం తప్ప నేను తుపాకితో చెప్పలేను ఎందుకంటే తుపాకి పట్టుకొని తిరిగేటటువంటి పరిస్థితి సమాజంలో లేదు ఎవరి మీదైనా పోరాటం చేయాలన్న పరిస్థితి లేదు. నాకున్న ఒక్క అవకాశం సాహిత్యం దీని ద్వారానే మీ అందరికీ చేరువు చేయాలనుకున్న ఉద్దేశం ఇందులో రాసిన ప్రతిదీ కూడా నేను అనుభవించింది తప్ప వేరేది ఎక్కడ నేను అనుకరణ చేయలేదన్నారు. నేటి సామాజిక,రాజకీయ పరిస్థితులపై నిప్పులు చెరిగారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను మరచిపోయి నేడు కులాల రాజకీయాల జరుగుతున్నాయని రామకృష్ణ ఆవేదన వెలిబుచ్చారు. ప్రజలలో ఐక్యత నశిస్తే జాతి పడిపోతుంది పడిపోతుందన్నారు. మన కర్మ ఫలమే మనము అనుభవిస్తున్నది కానీ వేరేది ఏమీ లేదని సత్యం తెలుసుకుని ప్రజల మసులుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ పారిశ్రామికవేత్త వెంకట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలకు బిజెపి తూట్లు

**గుంటూరు సెప్టెంబర్ 29 లక్ష్యం ప్రతినిధి**

భగత్ సింగ్ పోరాట పటిమను యువత స్ఫూర్తిగా తీసుకొని బిజెపిపై పోరాడాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నా సర్ జి, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలి పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తపేటలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద జరిగిన 117వ జయంతోత్సవంలో పాల్గొన్నారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బ్రిటిష్ కబంధహస్తాల నుండి భారతావని విముక్తి కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టిన వీరుడు భగత్సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ ఆశయాలను నేటి బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని కన్నెర్ర







చేశారు. భగత్ సింగ్ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చాలని నా సర్ జి, వలి డిమాండ్ చేశారు.

# కొల్లేరు ప్రజల సమస్యలు పరిష్కరిద్దాం

## జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి నాదెండ్ల అటవీ అధికారులు , ఈ ఎమ్మెల్యేలతో సమావేశమైన మనోహర్ పార్థసారధి

**ఏలూరు సెప్టెంబరు 28( లక్ష్యం) ప్రతినిధి:**

ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కొల్లేరు ప్రజల సమస్యలు పరిష్కరిద్దామని జిల్లా ఇన్చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో కొల్లేరు ప్రజల సమస్యలతో మంత్రి కొలుసు పార్థసారథి ఎమ్మెల్యేలు, అటవీ శాఖ అధికారులతో శనివారం ఆయన సమావేశమై మాట్లాడారు. జిల్లా సమీక్ష ఇతర సమావేశాలకు అటవీ అధికారులు హాజరవడం లేదని ప్రజా ప్రతినిధుల నుంచి ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఈ కథ ప్రతి సమావేశాన్ని తప్పకుండా హాజరు కావాలన్నారు కొల్లేరులో అభివృద్ధి పనులకు ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. కొల్లేరు అభయారణ్యం ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు నిబంధనల పేరిట అటవీశాఖ అధికారులు అడ్డు పడుతున్నారని పార్థసారథి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల నివేదన.. తాగునీటికి లంక గ్రామాల వాసులు ఇబ్బంది పడుతున్నారని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. మొండి కోడంరోడ్డు కం మరమ్మత్తులు చేపట్టాలని



దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఉంగుటూరు నియోజకవర్గంలోని 64 డ్రయిన్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు కోరారు. ఏలూరు నగరంలోని కృష్ణ కాలువ గట్టు సుందరీకరణకు చొరవ చూపాలని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు .పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నివేదించారు. వెదురు పెంపకానికి అవసరమైన మొక్కలు పంపిణీ చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే ఎం. వెంకటరాజు కోరారు .చింతలపూడి నియోజకవర్గంలోని అటవీ భూముల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ విజ్ఞప్తి చేశారు

# గుర్రం జాషువా 130వ జయంతి ని ఘనంగా నిర్వహించిన

## జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ - ఎమ్మార్పీఎస్ఎస్

**నరసరావుపేట సెప్టెంబర్ 28 (లక్ష్యం న్యూస్)::**

మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు పల్నాడు జిల్లాల అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ నరసరావుపేట లోనీ పల్నాడు బస్టాండ్ సెంటర్ లో మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలతో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వినకొండ మండలం చాట్రాగడ్డ గ్రామంలో జన్మించిన కవి కోకిల గబ్బిలం సాంస్కృతిని రచించిన వ్యక్తి మన గుర్రం జాషువా అలాంటి జాషువా జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరము తెలుగు కవిత్వం గర్వించదగ్గ కవి శిఖరంగా నిలిచిన జాషువా చెప్పులు కుట్టు వాడి సేవకు అప్పు వద్దదు సుమీ భారత వని అంటూ దళితుల హృదయ వేదనను అద్భుతంగా ఆవిష్కరించిన సహజ కవి ఎన్నో కట్టు కథలు మర్మాన్ని కవిత్వంతో పటాపంచలుగా చేసి సుఖవిగా శిఖరం అంతటి కీర్తిని గడించిన ప్రజల కోసమే జీవించే విశ్వ నరుడు గురవ జాషువా అలాంటి మహనీయుడు గురవా



జాషువా జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరం మరియు పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని ఎమ్మార్పీఎస్ఎస్ ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున మేము కోరుచున్నాము ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండాల ప్రభుదాసు, ఎమ్మార్పీఎస్ఎస్ వినుకొండ నియోజకవర్గ




అధ్యక్షులు సురభి కోటేశ్వరరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ఎస్ ఈపూరు మండల అధ్యక్షులు ముప్పాళ్ళ పెద్ద గురవయ్య, ఎమ్మార్పీఎస్ఎస్ నరసరావుపేట నియోజకవర్గ నాయకులు గరినపూడి ప్రశాంతి, ఎమ్మార్పీఎస్ఎస్ కార్యకర్తలు అబిమానులు పాల్గొన్నారు.

# నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సీఎం చంద్రబాబును కలిసి

## నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోరారు

**నరసరావుపేట సెప్టెంబర్ 27 (లక్ష్యం న్యూస్)::**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రాంగణంలో శనివారం జరిగిన ఒక వ్యక్తిగత సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి తన నియోజకవర్గంలో ఉన్న కొన్ని కీలక సమస్యలను వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం సహకారం కోరుతూ నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించారు, దీంతో నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నరసరావుపేట పట్టణంలోని 5వ వార్డులో శివ సంజీవ కాలనీ, అలాగే 12వ వార్డులో సాలింనగర్ ప్రాంతాల్లో అసైన్మెంట్ దారులకు పొజిషన్ సర్టిఫికెట్లు (పట్టాలు) అందించే విషయంపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రాంతాల్లో చాలా మంది పేదల ఇండ్ల పట్టాలు అస్సైన్మెంట్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే పట్టాలు లేకపోవడం వల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నో ఈ సర్టిఫికెట్లు అందిస్తే తమ హక్కులను సురక్షితంగా కాపాడుకోవచ్చు, బ్యాంకు రుణాలు, ఇతర ప్రభుత్వ సేవలు సులభంగా పొందవచ్చు అని ఎమ్మెల్యే వివరించారు. ఈ సమస్యలు గత ప్రభుత్వ కాలంలో



పరిష్కారం కాకుండా పెండింగ్లో ఉన్నాయని, ప్రస్తుత టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి ప్రభుత్వంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా, నియోజకవర్గంలోని ఉప్పలపాడు ప్రాంతంలో ఆటోనగర్ ఏర్పాటుకు సంబంధించిన అనుమతులను త్వరగా మంజూరు చేయాలని డాక్టర్ అరవింద బాబు విజ్ఞప్తి చేశారు. ఈ ఆటోనగర్ ప్రాజెక్టు స్థానిక ఆటోమొబైల్ వ్యాపారాలు, మెకానిక్లు, రిపేర్ షాపులకు అండగా నిలుస్తుంది. దీని ద్వారా వందలాది ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఫైల్ పల్నాడు జిల్లా కలెక్టరేట్ నుంచి ఏపీ సచివాలయానికి అనుమతుల కోసం పంపించబడిందని ఎమ్మెల్యే తెలిపారు. అయితే అధికారిక ప్రక్రియల్లో ఆలస్యం జరుగుతుండటంతో, సీఎం జోక్యం చేసుకుని త్వరిత అనుమతులు ఇప్పించాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటిగా ఉందని, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అంబర్పేట గ్రామంలో బతుకమ్మ పండుగ సంబరాలు

## మొదలై 100 సంవత్సరాలైన సందర్భంగా



మూడు రోజులపాటు కళాకారులతో నాటికలు నృత్యాలతో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది అంబర్పేట మాజీ సర్పంచ్ మరియు ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ నాని గారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాల్లో శుక్రవారం ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నాయకులు శ్రీ కేదార్నాథ్ శర్మ నందిగామ పట్టణ వన్ ఎస్ఐ శ్రీ అభిమన్యు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేశారు.శ్రీ మాధవ వర్మ అనే రాష్ట్ర ప్రభుత్వ బంగారు నంది అవార్డు పొందిన నాటకం ప్రదర్శించటం ప్రేక్షకులను రంజింపజేసినది. మాధవ వర్మ అనే రాజు క్రీస్తు శకం 430 ప్రాంతంలో ప్రస్తుత విజయవాడ ప్రాంతాన్ని పరిపాలించేవాడు అతని కుమారుడైన విక్రమేందార్ వర్మ తోలుతున్న గుర్రపు కాళ్ళ కింద గుండమ్మ అనే కట్టెలమ్ముకునే ఆమె కుమారుడు పడి మరణిస్తాడు ఆమె అతని శవాన్ని తీసుకుని వెళ్లి ధర్మ గంట కొట్టి శ్రీ మాధవ వర్మను న్యాయం చేయమని కోరగా శ్రీ మాధవ వర్మ విచారణ చేసి తన కుమారునికి మరణ దండన విధిస్తాడు అతని న్యాయ దీక్షకు సమన్యాయ పాలనకు అమ్మవారు ప్రత్యక్షమై అతని కుమారుడిని మరియు ఆ కట్టెల అమ్ముకునే ఆమె కుమారుడిని బ్రతికించి విజయవాడలో ఒక్క ఘడియ కనక వర్షం కురిపించి ఆనాటి నుండి కనకదుర్గాదేవిగా పిలవబడుచు భక్తుల అభీష్టములను నెరవేర్చుచున్నది. ఈ కథను డాక్టర్ రామన్ ఫౌండేషన్ వారి శ్రీ సాయిబాబా నాట్య మండలి వారు అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందినారు.

# ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దు

**గుంటూరు సెప్టెంబర్ 28 లక్ష్యం ప్రతినిధి**






నిత్యం తీవ్ర ప్రయాసలతో కష్టపడే మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు, డ్రైనేజీ కాపీ కార్మికులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ,నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యే గళ్ళ మాధవి ,నజీర్ పిలుపునిచ్చారు. ఆదివారం సఫాయి సురక్ష శిబిర్ పథకం కింద ,లక్ష్మీపురం పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ ఆవరణలో భారీ వైద్య శిబిరం జరిగింది .నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో ఐఎంఏ వైద్యులు పాల్గొన్నారు.పారిశుధ్య, ఇంజనీరింగ్, డ్రైనేజీ ,నీటి నీటి సరఫరా వ్యవస్థ కార్మికులకు వైద్య సేవలు అందించారు .పరీక్షలు నిర్వహించారు ఔషధాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు మాధవి, నసీర్ మాట్లాడారు. నగరపాలక సంస్థ కార్మికులంతా ఆరోగ్యంని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఎప్పటికప్పుడు వైద్య సేవలను పొందాలన్నారు. ముఖ్యంగా మురికివాడలో పనిచేసే కార్మికులు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్మికుల ఆరోగ్య భద్రతకు కార్పొరేషన్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఆరోగ్యం ద్వారానే విధినిర్వహణ సజావుగా సాగుతుందన్నారు. స్వచ్ఛ గుంటూరు కోసం, ఆరోగ్య గుంటూరు కోసం, పరిశుభ్ర గుంటూరు కోసం అందరం పాటు పడదామని పిలుపునిచ్చారు.

# విశ్వ నరుడు గుర్రం జాషువాకు నీరాజనం



**గుంటూరు సెప్టెంబర్ 29 లక్ష్యం ప్రతినిధి**

శ్రమైక జీవుల గొంతుక గుర్రం జాషువా అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. జాషువా రచనలు, కావ్యాలు ప్రజా చైతన్యానికి ప్రతీక అన్నారు. ఆదివారం గార్డెన్స్ లోని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన జాషువా జయంతోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడారు. విశ్వనరుడు జాషువా అన్నారు. జాషువా సాహిత్యం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. గుర్రం జాషువాను తాడిత, పీడిత ప్రజలంతా చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని అన్నారు. జాషువా పద్యానికి పట్టాభిషేకం చేయడం మనందరి అదృష్టం అన్నారు. జాషువా స్ఫూర్తితో అందరం చైతన్యవంతమై సమసమాజ స్థాపనకు పాటుపడదామని డొక్కా పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా గుర్రం జాషువా పద్య నాటక కార్యక్రమం వీరుల విందుగా సాగింది జాషువా రచనలను ఉత్తేజంగా ప్రదర్శించారు.

# ఇబ్రహీం పదవికి వన్నె తేవాలి...

**మంగళగిరి సెప్టెంబర్ 28 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**



మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లోని గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మహమ్మద్ ఇబ్రహీం ను ఆదివారం పలువురు కాపు నాయకులు, టీడీపీ నాయకులు కలసి అభినందించారు. నాయకులు, ఇబ్రహీంను శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఇబ్రహీం సేవలను పార్టీ గుర్తించి డైరెక్టర్ పదవి ఇవ్వటం సంతోషకరమన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ మైనారిటీస్ అభివృద్ధికి పనిచేస్తూ పదవికి వన్నె తెచ్చే విధంగా ఇబ్రహీం పని చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాపు రక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చందు భావన్నారాయణ, యువ కాపునాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవాడ దుర్గారావు, కాపు సంఘం నాయకులు తోట సాంబశివరావు, టీడీపీ నాయకులు ఎస్ కె మాలిన్ భాషా, మహమ్మద్ అలీ, గల్ఫ్ సుభాని, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# దాతల చేయూతను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**గుంటూరు సెప్టెంబర్ 29 లక్ష్యం ప్రతినిది**

పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్య వరమని ఎమ్మెల్యే నజీర్, ఫ్యాన్సీ, స్టేషనరీ , అసోసియేషన్ అధ్యక్షులు జుజ్జురి ప్రభాకర్ రావు , శేషగిరిరావు ,ఉపాధ్యక్షులు గద్దె శ్రీరాములు రంగా రామకృష్ణ అన్నారు. పేదరికంలో ఉన్నప్పటికీ ,లేక పోయినప్పటికీ ,విద్య ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చున్నారు. ఆదివారం కొత్తపేట ఫ్యాన్సీ మండపంలో ఉచిత ,బ్యాగులపుస్తక పంపిణీ జరిగింది.పలువురికి స్కాలర్షిప్ల చెక్కులను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘాలు, ఫ్యాన్సీ మార్కెట్స్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్త ఆధ్వర్యంలో పుస్తక పంపిణీ జరిగింది .ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్,దాతలు మాట్లాడారు.

## వెంకటాచలం మండలం చవటపాలెం ఎస్సీ కాలనీలో శ్రీ పుట్టాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి







### సోమిరెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికిన ఎస్సీ కాలనీ వాసులు

**నెల్లూరు జిల్లా వెంకటాచలం. సెప్టెంబర్ 29( లక్ష్యం ప్రతినిధి )**

పుట్టాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, దళితులు, గిరిజనుల జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించిన సోమిరెడ్డి పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా సామాజిక పింఛన్లు అందిస్తోంది ఏపీ కంటే ఆదాయంలో ఉన్న తెలంగాణతో పోలిస్తే రెండింతలు ఎక్కువ పింఛన్ ను అందిస్తున్నాం మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకలో రూ.1000 పించన్ ఇస్తుంటే ఏపీలో రూ.4 వేలు అమలవుతోంది రాష్ట్రంలో పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చుపెడుతుంటే, మిగతా రాష్ట్రాలు పెడుతున్నది ఆరేడు వేల కోట్ల లోపే ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకం అందుతోంది ఆర్టీసీ బస్సుల్లో ఆడపడుచులకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం రైతు సోదరులకు ఏటా రూ.20 వేలు పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందుతోంది అక్టోబర్ 4వ తేదీన ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున అందించబోతున్నాం ఎస్సీ వర్గీకరణతో తమకు చాలా మంచి జరుగుతోందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో 1600 మందికి పైగా మాదిగ బిడ్డలు ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందామని సంతోషంగా చెబుతున్నారు పక్కా ఇళ్ల నిర్మాణం విషయంలోనూ కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది పక్కా ఇళ్ల నిర్మాణం కోసం 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం రూ.2.30 లక్షల చొప్పున మంజూరు చేస్తుంటే జగన్ రెడ్డి రాగానే కోత విధించారు కేవలం కేంద్ర ప్రభుత్వం అందించే రూ.1.80 లక్షలకే పథకాన్ని పరిమితం చేశారు. పైగా జగనన్న కాలనీలని పేరు పెట్టుకున్నారు ఇప్పుడు చంద్రబాబు నాయుడు మళ్లీ ఎస్సీ, బీసీలకు రూ.2.30 లక్షలు, గిరిజనులకు రూ.2.55 లక్షలకు పెంచారు ఇళ్లు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కల నెరవేర్చుకోవాలని కోరుకుంటున్నా

## కవితా లోకానికి కీర్తి శిఖరం జాషువా

### వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ చిలకా జయపాల్


జాషువాకు నివాళులర్పిస్తున్న చిలకా జయపాల్ తదితరులు.

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 28(లక్ష్యం న్యూస్):** సామాజిక అసమానతలను తన సాహిత్యంతో ప్రశ్నించి,సమాజాన్ని చైతన్యపరిచిన కవితా లోకానికి శిఖరం గుర్రం జాషువా అని ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలకా జయపాల్ పేర్కొన్నారు. ఈరోజు విశ్వనరుడు గుర్రం జాషువా 130వ జయంతి పురస్కరించుకొని స్టేషన్ రోడ్ లో గుర్రం జాషువా గారి విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు సహారా మౌలాలి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పెద్దింటి నాగేశ్వరరావు , రాష్ట్ర నాయకులు అచ్యుత శివ ప్రసాద్ రావు, మాబు, గుంటూరు జానీ,గండ్లూరు సర్పంచ్ బొడ్డు వెంకటేష్, ట్రేడ్ యూనియన్ నాయకులు వల్లెం నరసింహారావు, చిలకా రమణయ్య, ఉల్లంగుల ప్రసాదు, అఖిల్, గుంట గాని అభి,చంటి, బండారు అనిల్, రియాజు తదితరులు పాల్గొన్నారు.

## నవయుగ కవి చక్రవర్తికి నివాళి



**తెనాలి సెప్టెంబర్28(లక్ష్యంన్యూస్)** మహాకవి గుర్రం జాషువా 130వ జయంతిని ఆదివారం భారతీయ జనతాపార్టీ తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న గుర్రం జాషువా విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిచారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ తమిరిశ అనంతచార్యులు మాట్లాడుతూ జాషువా అంటరానితనంపై, కుల మరియు మత విచక్షణ పై సాహితీ పోరాటం జరిపి జరిపారని, ఆయన రాసిన గబ్బిలం, ఫిరదౌసి, ముంతాజ్ మహల్ వంటి కావ్యాలు శాశ్వతంగా సాహితీ లోకంలో నిలిచిపోతాయని, ఆయన దేశభక్తిని ప్రబోధిస్తూ జాతీయ భావాలను యువత హృదయాలలో నింపుతూ అనేక కవితా ఖండికలు వ్రాశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు కటారి వాసుదేవ నాయుడు, తెనాలి 2వ మండల ప్రెసిడెంట్లు గోళ్ళ దేవరాజు, రూరల్ మండల ప్రెసిడెంట్ కడియాల నందకిషోర్, 1వ మండల ప్రెసిడెంట్ చైతన్య కృష్ణ, ఉపాధ్యక్షులు సికా రవీంద్ర, కడియాల అనిల్, అన్నవరపు వేణు, యోగానంద కిషోర్, అడపా సంపత్రాయుడు తదితరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ హిల్ పునర్వైభవానికి కృషి..

### ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం.
### విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి.




**విజయవాడ, సెప్టెంబర్ 28:** విజయవాడ నగరాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా గాంధీ హిల్ పునర్వైభవానికి కృషి చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో గాంధీ హిల్ పై జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం ఆయన గాంధీ హిల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కేపీసీ గాంధీ, వైస్ చైర్మన్ జంద్యాల శంకర్ తో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన చిన్నతనంలో విజయవాడ గాంధీ హిల్ దేశంలోనే రెండో ప్లానిటోరియంగా ఉండేదని, కొన్నేళ్లుగా దీని పర్యవేక్షణ విస్మరించడంతో రూపు కోల్పోయిందని అన్నారు. విజయవాడ నగరానికి కృష్ణానది, ఇంద్రకీలాద్రి, కొండపల్లి బొమ్మలు, మూడు కాలువలు ఇలా ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని, ప్రజలు ఆస్వాదించేలా గాంధీ హిల్ తీర్చిదిద్దుతామని ఎంపీ తెలిపారు. ఏ ఇజం లేదు.. ఓన్లీ టూరిజం.. అని ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకొని విజయవాడ నగరాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎంపీ వివరించారు. అవసరమైతే గాంధీ హిల్ అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.గాంధీ హిల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కెపిసి గాంధీ మాట్లాడుతూ గాంధీ హిల్ ను నాలుగు దశల్లో అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రూపొందినట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రీసెర్చ్ స్కాలర్స్ ఇక్కడికి వచ్చి మహాత్ముని జీవన విధానంపై రీసెర్చ్ చేయడానికి అవసరమైన ఏర్పాటు చేస్తున్నామని, దీనిలో భాగంగా 100 గదులతో కూడిన గెస్ట్ హౌస్ నిర్మించాలని ప్రసాదించినట్లు పేర్కొన్నారు. గతంలో ఎంతో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రంగా విరాజిల్లిన గాంధీ హిల్ చరిత్రను ఆయన వివరించారు.

## అణగారిన వ్యవస్థ అభ్యుదయానికి

### నాంది పలికిన గుర్రం జాషువా


నివాళులర్పిస్తున్న గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ సభ్యులు

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 28(లక్ష్యం న్యూస్):** ప్రజా కవి, కలియుగ నవ వైతాళికుడు గుర్రం జాషువా 130వ జయంతిని పురస్కరించుకొని సత్తెనపల్లి స్టేషన్ రోడ్ లో వున్న కవికోకిల శ్రీ గుర్రం జాషువా సాహితీ సేవ సంస్థ , సత్తెనపల్లి వారు ప్రతిష్టించిన ఆయన విగ్రహమును పూలమాలలతో అలంకరించి ఘనముగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి సాహిత్య అభిమానులైన పట్టణ ప్రముఖులు శ్రీ జాషువా సాహిత్యాన్ని కొనియాడారు. ప్రముఖ న్యాయవాది బత్తిన శ్రీనివాస బాబు గారు మాట్లాడుతూ.. అణగారిన వ్యవస్థ అభ్యుదయానికి నాంది పలికి, మనువాద విష సంస్కృతికి వ్యతిరేకంగా సాహిత్య విప్లవ శంఖాన్ని పూరించిన మానవతావాది శ్రీ జాషువా గారని నేటి సమాజానికి గుర్తు చేశారు.సంస్థ కోశాధికారి శ్రీ కలపాల ప్రేమ్ కుమార్ గారు జాషువా సాహిత్యమును కొనియాడారు.ఈ కార్యక్రమములో సంస్థ కార్యవర్గ ఉపాధ్యక్షులు డా. ఏ.యన్. ఆర్. జక్కం, కార్యదర్శి న్యాయవాది గుజ్జర్లపూడి సురేష్ బాబు, కోశాధికారి కలపాల ప్రేమ కుమార్ , సభ్యులు గుజ్జర్లపూడి జాన్ బాబు, న్యాయవాది గుజ్జర్లపూడి జయకుమార్, టిడిపి నాయకులు కూచిపూడి కోటేశ్వర రావు, గుర్రం అనిల్ కుమార్, పి ఆనంద్ భరత్ న్యాయవాది గుణ్ణం ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మహాకవి,కవికోకిల, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు



నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్ నందు ఎంఆర్పిఎస్ ఆంధ్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఆంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు దొండపాటి సుధాకర్ మాదిగ, పాల్గొని జాషువా విగ్రహానికి పూలమాలలర్పించారు అనంతరం సుధాకర్ మాదిగ మాట్లాడుతూ గుర్రం జాషువా కుల రక్కసి పై అమూల్యమైన పదాలు భావాలు పద్యాలు మరెన్నో రచనలు తన కళము తో జేలిపించారు అంకితభావం గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు శిఖా సురేష్ బాబు, ఎమ్మార్పీఎస్ ఆంధ్ర నందిగామ నియోజకవర్గ ఇన్చార్జ్ వేల్పుల రమేష్ మాదిగ కో ఇన్చార్జ్ పెద్దనపుడి లక్ష్మణ్ మాదిగ ముప్పాళ్ళ గ్రామ అధ్యక్షులు కోట అప్పారావు మాదిగ చందర్లపాడు మండల నాయకులు కోట అశోక్ మాదిగ, నందిగామ నియోజకవర్గ చర్మకారులు సంఘం నాయకులు మండూరి బాబురావు , పులి పీటర్సన్ బెజవాడ రాము, అరిగెల వెంకటేష్ జిల్లేపల్లి అజయ్ జిల్లేపల్లి నాగార్జున్, జిల్లేపల్లి వంశీ, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## నరసరావుపేటలో ప్లాస్టిక్ నిషేధ అవగాహన ర్యాలీ

### ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట, సెప్టెంబర్ 28 (లక్ష్యం న్యూస్)::** పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చే దిశగా ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని ప్రజల్లో ప్రచారం చేసేందుకు నరసరావుపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని, ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన మార్గాల్లో భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, ఎన్జీఓ సభ్యులు ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ మున్సిపల్ ఆఫీసు వద్ద నుంచి ప్రారంభమై, ప్రధాన వీధుల గుండా సాగి మళ్లీ మున్సిపల్ ఆఫీసులో ఆగిపోయింది. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి, మట్టి ఫలవంతతకు, జీవవైవిధ్యానికి కలిగించే హానుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు ప్లాస్టిక్ కు బదులు కాగితం, లోహాలు, క్లాత్ వంటి పర్యావరణ అనుకూల పదార్థాలను వాడాలని ప్రజలకు సూచించారు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం అమలుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వస్తువులు మన పర్యావరణానికి హాని కలిగించే విషం. ఇవి మన మట్టిని, నీటిని, గాలిని కలుషితం చేస్తున్నాయి మన నరసరావుపేట పట్టణం ఈ రోజు ప్లాస్టిక్ వ్యర్థాలతో మారిపోతోంది. ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీ నుంచి ప్రేరణ పొంది, తమ రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించాలి. మనం కలిసి ప్లాస్టిక్ రహిత పట్టణాన్ని నిర్మించాలి. ఇది కేవలం మున్సిపాలిటీ బాధ్యత కాదు, ప్రతి పౌరుని బాధ్యత" అని ప్రజలను చైతన్యవంతులను చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జూలై 2025 నుంచి ప్రారంభమైన ప్లాస్టిక్ నిషేధ పోరాటంలో భాగంగా ఈ ర్యాలీ నిర్వహణ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినట్టు అక్టోబర్ 2 నుంచి 17 మున్సిపల్ కార్పొరేషన్లలో పూర్తి నిషేధం అమలవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ సిబ్బందితోపాటు ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు.



## జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు

### స్వీకరించిన వెంకటేశ్వర్లు...

### మర్యాదపూర్వకంగాప్రత్తిపాటినికలిశారు



**చిలకలూరిపేట సెప్టెంబర్ 28 లక్ష్యంన్యూస్**

నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు తన స్వగ్రామం నరసరావుపేట పేట రూరల్ మండలం పెట్రువారిపాలెం వెళుతూ మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా నెల్లూరు జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు ను ప్రత్తిపాటి పుల్లారావు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాసరావు మిత్రమండలి పాల్గొన్నారు

# శ్రీ కాత్యాయనీ దేవిగా దుర్గమ్మ...



**మంగళగిరి సెప్టెంబర్ 28 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

పాత మంగళగిరి సర్వీస్ రోడ్డు వెంబడి ఉన్న దుర్గా నగర్ శ్రీ కనకదుర్గ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజైనా ఆదివారం అమ్మవారు శ్రీ కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు, శ్రీ లలిత సహస్రనామ పారాయణము తదితర పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. రత్నాల చెరువు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ, కుప్పురావు కాలనీ, పాత మంగళగిరి ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. దీంతో దేవాలయం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోతుంది. దేవాలయంను రంగు రంగు విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయ భక్త బృందం భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు జరక్కుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## దసరా-దీపావళి పండుగ సందర్భంగా.నందిగామలోని నిరుపేద,వృద్ధాప్య ఆర్యవైశ్యులకు ఉచిత బియ్యం పంపిణీలిపారెపల్లిసాయిబాబు





నందిగామ సమీపం నవాబుపేట గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ పోలిశెట్టి సుధాకర్ ని స్మరించుకుంటూ... వారి కుమారుడు పోలిశెట్టి వెంకట్రావు - శైలజ దంపతుల సహకారంతో, ఆర్యవైశ్య సంఘం నందిగామ ప్రముఖుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో ఈరోజు 25 మంది నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాల వారికి ఒక్కొక్కరికి 10 కేజీలు చొప్పున సాంబ మసూరి బియ్యం ఉచిత పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో...పబ్బతి జనార్దనరావు,వాసవి క్లబ్ సిల్వర్ స్టార్ అధ్యక్షుడు పులిపాటి వెంకటేశ్వరరావు, నకరికంటి వెంకటేశ్వరరావు, సముద్రాల ఈశ్వరయ్య, మారం భాస్కరరావు,వుడతా శ్రీను, నల్లమల్లి బాబీ తదితరులు పాల్గొన్నారు

## "రామనాధం" వృద్ధుల సేవాశ్రమంలో ఘనంగా

# నిత్యాన్నదాన 4వ వార్షికోత్సవం






## 112వ నేత్ర పరీక్ష శిబిరం, ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ

**మంగళగిరి సెప్టెంబర్ 28 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి నగరంలోని రామనాధం చిన్నకోటయ్య శివపార్వతమ్మ వృద్ధుల సేవాశ్రమంలో ఆశ్రమ అధ్యక్షులు రామనాధం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్య అన్నదాన 4వ వార్షికోత్సవం, 112 వ ఉచిత నేత్ర పరీక్ష శిబిరం, కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం ఆదివారం ఉదయం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుంటూరు నగరంలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థాన వ్యవస్థాపకులు, అర్చక పురోహితులు రామనాధం బాలకృష్ణను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆశ్రమ అధ్యక్షులు రామనాధం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 112 వ నేత్ర పరీక్షా శిబిరంలో నేత్ర పరీక్షలు చేయించుకొని కళ్ళజోళ్ళు అవసరం ఉన్న వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు అంగా ఉపేంద్ర వర్మ, పడవల మహేష్, ఆకురాతి శంకరరావు, రామనాధం పూర్ణచంద్రరావు, రంగనాయకి, కొసనం కోట నాగశ్యామలరావు, రామనాధం కోటిలింగం, ఉద్దంటి మురహరిరావు, రామనాధం శివకుమార్, ధ్యాన విద్యార్థి ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ం


## చిన్నారి నవీన్ ను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్




**యడ్లపాడు సెప్టెంబర్ 28 లక్ష్యం న్యూస్**

మండలం లోని తిమ్మాపురం గ్రామ వాస్తవ్యులు కొరివి మధుబాబు కుమారుని నూతన వస్త్ర బహూకరణ వేడుక వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై చిరంజీవి నవీన్ ను ఆశీర్వదించరు. ఈ వేడుకలో వారి వెంటసాతులూరి కోటి, రావూరి దాసు, కొప్పుల దినకర్, కొప్పుల రత్నకుమార్,పుల్లగూర ఆనంద్,యనమాల కోటేశ్వరరావు, కత్తివిజయ్ తదితరులున్నారు.

# అంతులేని సోమిరెడ్డి దోపిడి







**సర్వేపల్లి నియోజకవర్గం. సెప్టెంబర్ 28.(లక్ష్యం ప్రతినిధి )**


-సర్వేపల్లి నియోజకవర్గం, రామదాసుకండ్రిక, గురువిందపూడి గ్రామాలలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వి లేఔట్లకు తరలించి, సొమ్ము చేసుకుంటున్న సోమిరెడ్డి ముఠా -సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు సర్వేపల్లిలో ఇష్టారాజ్యంగా గ్రావెల్, మట్టి అక్రమంగా త్రవ్వి తరలించి సొమ్ము చేసుకుంటున్నా, మిన్నకుండిపోతున్న అధికారులు. సోమిరెడ్డి బెదిరింపులతో అక్రమ తవ్వకాలపై కన్నెత్తి చూడటానికి కూడా సాహసించని రెవిన్యూ, మైనింగ్, పోలీసు శాఖల అధికారులు. ప్రభుత్వ భూములు, పేదలకు చెందిన అసైన్డ్ భూములు, ప్రైవేట్ భూములతో పాటు, అటవీ భూములలో సహా కొనసాగుతున్న సోమిరెడ్డి గ్రావెల్ తవ్వకాల అక్రమ దందా! సోమిరెడ్డి నీతి వాక్యాలు వల్లిస్తూ, సర్వేపల్లిలో సర్వం దోపిడీకి పాల్పడుతున్నాడంటూ, మండిపడుతున్న స్థానికులు. కూటమి ప్రభుత్వానికి, అధికారులకు చిత్తశుద్ధి ఉంటే, సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకుల గ్రావెల్, మట్టి, బూడిద అక్రమ తరలింపుపై విచారణ జరిపి, అక్రమ సంపాదనను రికవరీ చేసి, ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలంటూ పలువురి డిమాండ్. సర్వేపల్లిని సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకుల దోపిడీ భారీ నుండి తప్పించలేరా! అంటూ ప్రశ్నిస్తున్న స్థానికులు

# దేశ ఆర్థికవృద్ధి.. రాష్ట్రప్రజల ప్రయోజనాలకోసమే

## ముఖ్యమంత్రి జీఎస్టీ 2.0 ను ప్రోత్సహిస్తున్నారు : ప్రత్తిపాటి

- జీఎస్టీ శ్లాబుల తగ్గింపు నిర్ణయంలో ప్రధాని మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు విలువైన సలహాలు..సూచనలు అందించారు. : ప్రత్తిపాటి
- పట్టణంలో నిర్వహించిన 'జీఎస్టీ ఉత్సవ్' లో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేటసెప్టెంబర్28(లక్ష్యం న్యూస్)**

2047 నాటికి రాష్ట్రప్రభుత్వం పెట్టుకున్న నిర్దేశిత లక్ష్యాల సాధనకు నూతన జీఎస్టీ సంస్కరణలు, ముఖ్యమంత్రి ప్రజలకోసం అమలుచేస్తున్న సూపర్ -6 పథకాలు శక్తివంతంగా పనిచేస్తాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం పట్టణంలో జరిగిన జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన, వ్యాపారులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జీఎస్టీ విప్లవాత్మక సంస్కరణల్ని చంద్రబాబు ముందే ఊహించారు. రాష్ట్ర ఆదాయం కంటే దేశ ఆర్థికప్రగతి.. రాష్ట్రంలోని ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యమిచ్చే జీఎస్టీ 2.0ను ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారని, దానిలో భాగంగా ప్రజల అవగాహన కోసం 'సూపర్ జీఎస్టీ' పేరుతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. జీఎస్టీ శ్లాబుల తగ్గింపు నిర్ణయంలో ప్రధాని మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు విలువైన సలహాలు..సూచనలు అందించారని, ఈ విప్లవాత్మక సంస్కరణల్ని ముందే ఊహించారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రధాని మోదీ నిర్ణయం వల్ల సామాన్యుల కొనుగోలు శక్తి పెరగడంతో పాటు పండుగల వేళ ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. నిత్యావసరాలతో పాటు, గృహోపకరణాలు, మెడిసిన్స్ పై ధరలు తగ్గడం ప్రజలకు మేలు చేస్తుందన్నారు. నాలుగు శ్లాబులను రెండు శ్లాబులకు కుదించడం.. కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు కలిగే లబ్ధిని కూటమిప్రభుత్వం స్వాగతిస్తోందన్నారు. జీఎస్టీ ఫలాలు ప్రజలు అనుభవిస్తున్నారు అనడానికి, రాష్ట్రంలో పెరిగిన వాహనాల కొనుగోళ్లే నిదర్శనమన్నారు.

### భారత్ ఏ దేశానికి లొంగదని మోదీ ఇప్పటికే ప్రపంచానికి చాటిచెప్పారు

భారత్ ను శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో ప్రధాని మోదీ విజయవంతమయ్యారని, ఏ దేశం ఒత్తిళ్లు, బెదిరింపులకు భారత్ లొంగదని ఇప్పటికే ప్రపంచానికి చాటిచెప్పారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. దేశంలో 28 రాష్ట్రాలుండగా.. పెట్టుబడుదారులు, పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూడటానికి కారణం చంద్రబాబుకున్న ఇమేజ్.. బ్రాండ్ తో పాటు, ప్రభుత్వ సహకారం కూడా ప్రధాన కారణమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి స్వయంగా ప్రధాని మోదీ వచ్చే నెల 16న కర్నూలుకు రానున్నారని, ఆ రోజు రాష్ట్రస్థాయిలో నిర్వహించే ర్యాలీలో కూటమిపార్టీల శ్రేణులు భారీస్థాయిలో పాల్గొనాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, కొత్త కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కాన్సిలర్లు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా నరసరావుపేట క్రైస్తవ సమాధుల తోట పారిశుధ్యం

- మందుబాబులు పేకాటకు నిలయంగా క్రైస్తవ సమాధుల తోట
- క్రైస్తవ సమాధుల తోటలో పారిశుధ్యాన్ని పట్టించుకోని మున్సిపల్ అధికారులు మరియు స్థానిక శాసనసభ్యులు
- ఆదివారంలోపు సమాధుల తోటలో పారిశుధ్య పనులు చేయకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మా సొంత నిధులతో మేమే చేస్తాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి





**నరసరావుపేట సెప్టెంబర్ 28 (లక్ష్యం న్యూస్)::**

స్థానిక క్రిస్టియన్ పాలెం వెనుక వైపు ఉన్న ఎస్సీ సోదరుల క్రైస్తవ సమాధుల తోటలో పారిశుద్ధం అధ్వానంగా మారింది క్రైస్తవ సమాధుల తోటలో పారిశుధ్యం పనులను మున్సిపల్ అధికారులు కానీ స్థానిక శాసనసభ్యులుగాని పట్టించుకోవట్లేదు క్రైస్తవ సోదరులు తమ పెద్దల సమాధుల ను ఇక్కడ నిర్మించుకుని, గౌరవప్రదంగా పరలోకానికి చేరిన తమ పెద్దలను తలుచుకొని ఈస్టర్ పండుగనాడు ఇక్కడ ప్రార్థనలు చేస్తారు ఇక్కడ సమాధుల తోటలోని సిమెంట్ రోడ్లమీద మురుగునీరు నిలిచిపోయి పరిసర ప్రాంతాలు అన్నీ పాచి పట్టిపోయి ఉన్నాయి పక్కనున్న ఖాళీ స్థలం నుంచి మురుగునీరు లీకై కొన్ని నెలల నుంచి ఈ రోడ్లపై ప్రవహిస్తూ మొత్తం పూర్తిగా పాచిపెట్టి పోయింది సిలువ చుట్టూ పందికొక్కులు చనిపోయి పడి ఉన్నాయి అక్కడ తీవ్ర దుర్గంధము దుర్గంధం వెదజల్లుతుంది అయినప్పటికీ మున్సిపల్ అధికారులు కానీ శాసన సభ్యులు గాని పట్టించుకున్న పాపాన పోవట్లేదు రాత్రిపూట మందుబాబు లు ఇక్కడే తాగి, పేకాట ఆడుతూ ఖాళీ మందు సీసాలు అక్కడే పడేస్తున్నారని ఈ సమాధుల తోటను పేకాటకు నిలయంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సమాధుల తోటలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ,మంచినీటి టాపులు మరియు బోర్లు ఏర్పాటు చేశాము గత వైసిపి హయాంలో ఒక పోలీసు అధికారి చేత ఇక్కడ ప్రతిరోజు రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించి సమాధుల తోటలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకున్నామని తెలియజేశారు ప్రస్తుతం సెంట్రల్ లైటింగ్ పనిచేయడం లేదు , టాపుల ద్వారా మంచినీటి చుక్క కూడా రావడం లేదు. బోర్లు అక్కడక్కడ పనిచేస్తున్నాయి ప్రస్తుత శాసనసభ్యులు మాత్రం గుడ్ ఫ్రైడే నాడు సిలువ పట్టుకొని ఫోటోలకు ఫోజులు ఇస్తారు తప్ప ఇక్కడి పారిశుధ్యన్ని మెరుగుపరిచే చర్యలు ఏవి చేపట్టడం లేదని ,ఇప్పటికైనా శాసనసభ్యులు కళ్ళు తెరిచి సమాధుల తోటలో పారిశుద్ధ పనులు చేయించాలని, సెంట్రల్ లైటింగ్ బాగు చేయాలని, ట్యాపుల ద్వారా మంచి నీటిని సరఫరా చేయించాలని ,బోర్ల్లు బాగు చేయించాలని డిమాండ్ చేశారు ఎస్సీ సోదరుల పెద్దల సమాధులు ఇక్కడ ఉన్నాయని, పట్టణంలోని ఎస్సీ సోదరులు కూడా ఈ సమాధుల తోటను సందర్శించి ,ఇక్కడి పారిశుధ్యాన్ని పరిశీలించి, ఒక మీడియా సమావేశం ఏర్పాటు చేసి తద్వారా పారిశుద్ధ పనులు వెంటనే చేయాలని మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని ఎస్సీ సోదరులకు పిలుపునిచ్చారూ సమాధుల తోటలోని పారిశుద్ధ్య పనులను మరియు పాడైపోయిన సెంట్రల్ లైటింగ్, మంచినీటి ట్యాపులను తక్షణమే బాగు చేయించాలని ఆదివారం లోపు ఈ పనులన్నీ చేయించకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎస్సీ సోదరులతో కలిసి మేమే శ్రమదానం చేసి మా యొక్క సొంత నిధులు వెచ్చించి సమాధుల తోటను శుభ్రం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాధులతోట ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి.





**తెనాలి సెప్టెంబర్28(లక్ష్యంన్యూస్)**

క్రిస్టియన్ సమాధులు తోట దురాక్రమణలకు గురౌతున్నట్లు, సమాదులకు మరో చోట స్థలాన్ని కేటాయించాలని కోరుతూ బిఎస్పి తెనాలి నియోజకవర్గ ఇంచార్జి కారుమంచి సునీల్ సందీప్ అన్నారు. ఆదివారం ఐతానగర్ క్రైస్తవ సమాదులవద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు కేటాయించిన సమాదులతోట దూరాక్రమనలకు గురవడంతో మృతిదేహాలు భూస్థాపన చేయడానికి స్థలం కొరత ఏర్పడుతుందని ఆరోపించారు. స్వయంగా తన పితరుల సమాధులు దూరాక్రమనలకు గురైనట్లు ఐతానగర్ ప్రాంతానికి చెందిన గెడ్డటి ప్రకాష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమాధులను కళ్లారా చూసుకోలేని దుస్థితి ఏర్పడిందని విచారం వ్యక్తం చేశారు.ఈఘటనపై ప్రకాష్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో తెనాలి ప్రాంతానికి చెందిన డాక్టర్ సమాదుల స్థలాన్ని అక్రమించినట్లు పిర్యాదుచేయగా విచారించి చర్యలు తీసుకొంటామని సి.ఐ.రాములనాయక్ చెప్పారని ప్రకాష్ తెలిపారు. క్రిస్టియన్ సమాదులతోట కు స్థలాన్ని కేటాయించాలని గత ప్రభుత్వాలను కోరినా ఫలితం లేదని, ప్రస్తుతం సమాధులు కట్టడాలు పెరగడంతో సమాధులు స్థలం కరువైందని తెనాలి బాప్టిస్ట్ చర్చి కార్యదర్శి తెనాలి ఆనంద్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో గెడ్డటి జ్ఞానరాజు, బొనిగల ప్రదీన్, కోంద్రు రాజు, కొమ్ము వర్మ, కంచర్ల సుమంత్, పిల్లి క్రాంతి, కొప్పుల అనిల్, బోనిగల ప్రవీణ్ తదితరులు పాల్గున్నారు.

# విద్యతోనే కురుబల ఉన్నతి సాధ్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- అమరావతిలో భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు కృషి
- సీఎం చంద్రబాబుతోనే కురుబలకు మేలు
- వచ్చే నెల 5న తిరుపతి భక్త కనకదాస విగ్రహావిష్కరణ మంత్రి సవిత
- మంగళగిరిలో కురుబ, కురువ, కురుమ రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనం.






**మంగళగిరి సెప్టెంబర్ 28 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఐక్యమత్యంతో కురుబలు మెలగాల్సిన అవసరముందన్నారు. అమరావతిలో భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. మంగళగిరిలో ఓ కన్వెన్షన్ సెంటర్ లో మంగళవారం నిర్వహించిన కురుబ, కురువ, కురుమ సామాజిక వర్గీయుల రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. కురుబ, కురుమ, కురువ సామాజిక వర్గీయుంతా ఒక్కటేనని, వారంతా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విద్యతోనే పేదరికం దూరమవుతుందని, అన్ని రంగాల్లోనూ ఉన్నతి సాధ్యమవుతుందని తెలిపారు. కురుబ, కురుమ, కురువ పేద విద్యార్థులకు అండగా నిలుద్దామని, అందుకు తాను వ్యక్తిగతంగా ఎల్లవేళలా సాయమందిస్తానని తెలిపారు.

### అమరావతిలో కనకదాస విగ్రహం

అమరావతిలో భక్త కనకదాస కాంస్య విగ్రహం ఏర్పాటు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే ఇదే విషయమై సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. తిరుపతిలో భక్త కనకదాస పీఠం ఏర్పాటుపైనా సీఎం చంద్రబాబుతో చర్చించినట్లు తెలిపారు. వచ్చే నెల అయిదో తేదీన తిరుపతిలో భక్త కనకదాస కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నామని, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు.

### చంద్రబాబుతోనే కురుబలకు మేలు

సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతోనే కురుబలకు ఎంతో మేలు కలుగుతోందని మంత్రి సవిత తెలిపారు. కురుబల రాజకీయ, ఆర్థిక, సామాజిక ఉన్నతికి ఆయన ఎంతగానో వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. కురుబలకు చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులు ఎంపీలుగానూ, తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా కూడా సేవచేస్తున్నట్లు తెలిపారు. ఇదంతా సీఎం చంద్రబాబు వల్లేనన్నారు. గత ఎన్నికల్లో కురుబలకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే కురుబలను గెలిపించుకునే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. తిరుపతిలో వచ్చే నెల 5న జరిగే భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, వివిధ జిల్లాలకు చెందిన కురుబ, కురుమ, కురువ సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో విద్యార్థులకు వృత్తి విద్య శిక్షణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నందిగామ




నందిగామ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దసరా సెలవుల్లో భాగంగా వృత్తి విద్య శిక్షణ కార్యక్రమం చేపట్టారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి వృత్తి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో షేక్ సైదావలి, నాగేశ్వరరావు సిహెచ్ తేజస్వి రాష్ట్ర ఇంటర్నెట్ షిప్ అధికారి దీపికా రాణి జిల్లా వృత్తి విద్య సమన్వయకర్త పి వెంకట్ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులను సందర్శించి పలు సూచనలు చేశారు. అనంతరం టి అనంతరం ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ దసరా సెలవుల్లో వృత్తి నైపుణ్య శిక్షణ తీసుకున్న విద్యార్థులను వాళ్ళ లక్ష్యాల వైపు నడిపిస్తాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమ నైపుణ్యం వృత్తిపరమైన ప్రవర్తనలో తర్ఫీదు ఇవ్వడమే ఈ అభ్యాసం యొక్క లక్ష్యం అన్నారు. విద్యార్థుల నందిగామలో ఆటోమొబైల్ షాప్స్, ఎలక్ట్రానిక్స్, వెహికల్ మెకానిక్ షాప్స్, జీవి మాల్ శిక్షణ కోసం సందర్శించారు.

## గార్డ్స్ సొసైటీ ఆధ్వర్యంలో మహాకవి జాషువ జయంతి కార్యక్రమం



**చిలకలూరిపేట సెప్టెంబర్ 28 లక్ష్యం న్యూస్**
జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం మహాకవి జాషువ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేవుళ్ళను కథా వస్తువుగా తీసుకుని కవులు కావ్యాలు రాస్తుంటే, జాషువ ఒక దళితుడిని కథా వస్తువుగా తీసుకుని గబ్బిలం, అనాథ వంటి కావ్యాలు రాసారన్నారు. పేదల ,దళితుల ఆవేదనలు, ఆక్రందనలు తన రచనల్లో దర్శనమిస్తాయన్నారు. తొలుత గ్రంథాలయం ఎదురుగా ఉన్న మహాకవి జాషువ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మీ, గార్డ్స్ సలహాదారులు, మాజీ ఏజిపి దాసరి చిట్టిబాబు, రిటైర్డ్ డి.ఈ.ఓ. కనుమూరి జాషువ, జాషువ సిద్ధాంతభూమిక ఉపాధ్యక్షులు మద్దుల వేంకట కోటయ్య, సాహితీ విమర్శకులు డా.పీవీ సుబ్బారావు, బి.అజయ్ బాబు, గోరంట్ల నారాయణ, దార్ల బుజ్జిబాబు, గుంజి వీరాంజనేయులు, జెర్రిపోతుల బుల్లిబాబు , గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి డి.వీర్రాజు, సరోజినీ తదితరులున్నారు.

# మనం గడిపే ప్రతి క్షణం విలువైనదే!

**చేబ్రోలు సెప్టెంబర్ 28(లక్ష్యం న్యూస్)::**
- ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి
- ఓర్పు, దృష్టి, మేధస్సుల కలయిక : ఆలిండియా చెస్ ఫెడరేషన్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ ఏకే వర్మ
- ముందుగానే అంచనా వేసి ఎదుర్కోవాలి : విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్
- విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా కొనసాగుతున్న 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు

చెస్ ఆటలో మనం గడిపే ప్రతి క్షణం విలువైనదేనని ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో "62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు" ఘనంగా కొనసాగుతున్నాయి. ఎనిమిదో రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపితో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ముందుగా ఒక ఎత్తు వేసి ఆటను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి మాట్లాడుతూ చెస్ క్రీడాకారులందరికీ ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ ఒక గొప్ప వేదికని తెలియజేసారు. దేశం నలుమూలల నుండి వచ్చే క్రీడాకారులతో ఆడే అవకాశం ద్వారా, అనుభవాన్ని పెంపొందించుకునే అవకాశం లభిస్తుందన్నారు. అయితే, ఆటలో కొన్నిసార్లు ఆటంకాలు, విఫలాలు ఎదురైనా వాటిని అధిగమించే ధైర్యం చాలా ముఖ్యమన్నారు. పాజిటివ్‌గా ఆలోచిస్తూ, ఎప్పటికీ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలన్నారు. నిరంతర అభ్యాసం, పట్టుదలతో ముందుకు సాగినప్పుడే విజయాలు మన సొంతమవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఎప్పుడూ నేర్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. కోచ్ చెప్పే సూచనలపై నమ్మకం ఉంచాలని, ఆయన తప్పులు సరిచేసి, సరైన మార్గంలో నడిపిస్తారని తెలిపారు. ఆటలోని ప్రతి అనుభవాన్ని పాఠంగా తీసుకొని ముందుకు సాగితేనే నిజమైన క్రీడాకారుడిగా ఎదగవచ్చునని అభిప్రాయపడ్డారు. ప్రతి గేమ్ ఒక కొత్త అనుభవం, ప్రతి తప్పు ఒక కొత్త పాఠమని, క్రీడాకారులు ఎప్పుడూ సంతృప్తి చెందకుండా, మరింత నేర్చుకోవాలనే ప్రయత్నం చేయాలన్నారు. "నెరవేర్చాం" అనుకోవడం కంటే "ఇంకా నేర్చుకోవాలి" అనే తపన ఉండాలన్నారు.

### ఓర్పు, దృష్టి, మేధస్సుల కలయిక : ఆలిండియా చెస్ ఫెడరేషన్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ ఏకే వర్మ

చెస్ అనేది ఆలోచన, ఓర్పు, దృష్టి, మేధస్సుల కలయికని ఆలిండియా చెస్ ఫెడరేషన్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ ఏకే వర్మ అన్నారు. ఈ ఆటలో ప్రతి క్రీడాకారుడు తన ప్రతిభను నిరూపించుకోవడానికి, తన ప్రతిభను మరింతగా మెరుగుపరచుకోవడానికి ఇలాంటి వేదికలు అవసరమన్నారు. ఈ టోర్నమెంట్ కేవలం ఒక పోటీ మాత్రమే కాదు, ప్రతి




ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి – విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్

క్రీడాకారుడికి ఒక పాఠశాల వంటిది. అనుభవం, క్రమశిక్షణ, పట్టుదల, పాజిటివ్ థింకింగ్ – ఇవన్నీ కలిసినప్పుడే ఆటగాడు నిజమైన విజయాన్ని సాధించగలడని పేర్కొన్నారు.

### ముందుగానే అంచనా వేసి ఎదుర్కోవాలి : విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్

చెస్ బోర్డులో ఒక గేమ్ గెలవడానికి మనం మన ప్రణాళికను అమలు చేయడంతో పాటు, ప్రత్యర్థి ప్రణాళికను కూడా ముందుగానే అంచనా వేసి ఎదుర్కోవాలని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అన్నారు. చెస్ అనేది కేవలం ఆట మాత్రమే కాదు, ఆలోచనల పోరాటమని పేర్కొన్నారు. మీరు ఎలా ఆలోచిస్తున్నారో మాత్రమే కాకుండా, ప్రత్యర్థి ఎలా ఆలోచిస్తున్నాడు అన్నది కూడా అర్థం చేసుకోవాలన్నారు. అదే విజయానికి మూలమని తెలియజేసారు. చెస్ ఎప్పుడూ చదరపు బోర్డు రూపంలోనే ఎందుకు ఉంటుంది? ఎందుకు దీన్ని దీర్ఘచతురస్రం రూపంలో ఆడకూడదు? అనేది కూడా ఒక ఆలోచనీయమైన ప్రశ్న అని పేర్కొన్నారు. చదరపు గడులు ఉండడం వల్ల ప్రతి పావు అన్ని దిశల్లో సమన్యాయం కలిగిన కదలికలు చేయగలుగుతుందన్నారు. అదే దీర్ఘచతురస్ర బోర్డు అయితే ఆటలో అసమానతలు రావచ్చునని వెల్లడించారు. అందుకే చెస్ ఆట అనేది మన మానసిక సామర్థ్యాన్ని విస్తరింపజేసే గొప్ప శాస్త్రమన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులతో ఫోటోలు దిగారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

### 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ - రౌండ్ 7 ఫలితాలు

గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీ లో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్‌లో ఏడో రౌండ్ ముగిసే సరికి, తొలి ఆరు




ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి

బోర్డులలో నిర్ణయాత్మక ఫలితాలు రాకపోవడంతో ఆధిక్యంలో మార్పు లేకుండా నిలిచింది. ఇప్పటివరకు 6 పాయింట్లు సాధించిన పీఎస్‌పీబీకి చెందిన గ్రాండ్‌మాస్టర్స్ సశికిరణ్, అభిజీత్ గుప్తా, రైల్వేస్ ఐఎం అరోన్యక్ ఘోష్, ఐఎం ఎలెక్ట్ అజయ్ సంతోష్ పర్వతరెడ్డి లీడ్‌ను కొనసాగించారు. వీరితో పాటు విజయాలు సాధించిన పీఎస్‌పీబీకి చెందిన జీఎం దీప్ సెంగుప్తా, రైల్వేస్ ఐఎం అయుష్ శర్మ, తమిళనాడుకు చెందిన ఐఎం హర్ష్ సురేష్ కూడా 6 పాయింట్ల క్లబ్‌లో చేరారు. అభిజీత్ క్వీన్స్ గాంబిట్ ఓపెనింగ్‌ను సశికిరణ్ తిరస్కరించగా, గ్–ఫైల్ లో మూడు పావులు ఉన్నా పెద్దగా సమస్య లేకుండా 31 మువ్స్ తరువాత డ్రాకు ఒప్పుకున్నాడు. ఇదే విధంగా అరోన్యక్ – అజయ్ ఇంగ్లీష్ ఓపెనింగ్ లో రిస్క్ తీసేందుకు వెనుకంజ వేశారు. 20వ మువ్ లో మూడు సార్లు పునరావృతం అవడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. టాప్ సీడ్ పి.ఇనియన్ (తమిళనాడు) – హెచ్.గౌతమ్ కృష్ణ (కేరళ) మధ్య పోటీ కూడా డ్రాగా ముగిసింది. మహారాష్ట్రకు చెందిన కాశిష్ మనోజ్ జైన్ తో ఆడిన జీఎం సూర్యశేఖర్ గాంగూలీ కూడా క్లిష్టమైన స్థితిలో విజయం సాధించలేక డ్రా చేశాడు. టాప్ బోర్డులలో మొదటి నిర్ణయాత్మక విజయం జీఎం దీప్ సెంగుప్తా పేరున నిలిచింది. రైల్వేస్ ఐఎం సిద్ధాంత్ మోహాపాత్రపై ఫ్రెంచ్ డిఫెన్స్ ఆడి, 14వ మువ్ లోనే క్వీన్స్ ఎక్స్చేంజ్ చేశారు. దీప్ తన సెంటర్ పావు శక్తిని చక్కగా వినియోగించి 48వ మువ్ లో గెలుపు నమోదు చేశాడు. గత రౌండ్‌లో ఐఎంను ఓడించిన తమిళనాడు మాజీ ఛాంపియన్ ఎన్. సురేంద్రన్ ఈసారి తెలంగాణ జీఎం ప్రణీత్ వుప్పాలపై ఘన విజయం సాధించాడు. సిసిలియన్ డిఫెన్స్ లో మధ్యభాగంలో క్వీన్ సాక్రిఫైస్ చేసిన ప్రణీత్ తరువాతి మువ్‌లో తప్పిదం చేయడంతో సురేంద్రన్ రుక్ సాక్రిఫైస్ చేసి క్వీన్ ప్రమోషన్ సాధించాడు. దీంతో గ్రాండ్‌మాస్టర్ ఓటమి అంగీకరించాల్సి వచ్చింది. రైల్వేస్ జీఎం వినయేష్ ఎన్.ఆర్. ను ఆంధ్రకు చెందిన శ్రవ్యశ్రీ భీమరాసెట్టి సంచలన విజయం నమోదు చేసింది. రూయ్ లోపెజ్ గేమ్ లో కాస్త ఆధిక్యం ఉన్నా క్వీన్ పొరపాటుతో విన్నేశ్ గేమ్ వదులుకోవాల్సి వచ్చింది. రైల్వేస్ ఐఎం సుభయాన్ కుందు తో సమంగా సాగిన రుక్%-%పావుల ఎండ్‌గేమ్ లో హర్ష్ సురేష్ కచ్చితమైన నైపుణ్యంతో గెలుపొందాడు. అయితే మరో తమిళనాడు ఐఎం మనీష్ ఆంటో క్రిస్టియానో మాత్రం విఫలమై, ఎం.పీ కి చెందిన అయుష్ శర్మ చేతిలో ఓడిపోయాడు.

## అంగన్వాడి స్టాల్స్ ను ప్రారంభించిన కౌన్సిలర్ జంగా సుజాత వినాయక రావు..

**చిలకలూరిపేట సెప్టెంబర్ 28 లక్ష్యం న్యూస్**
మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలు మేరకు పట్టణంలో అంగన్వాడి స్టాల్స్ ను కౌన్సిలర్ జంగా సుజాత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంగా వినాయకరావు ప్రారంభించరు. కౌన్సిలర్ జంగా సుజాత మాట్లాడుతూప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక ఆహారం అందించే విధంగా వంటకాలు స్టాలను నిర్మించుకున్న అంగన్వాడి వారు చేపట్టే కార్యక్రమం దగ్గరుండి పరిశీలించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి ఆరోగ్యంగా జీవించాలి అనే అంగన్వాడీ వారు చేపట్టే పౌష్టిక ఆహారాన్ని అందరూ తీసుకోవాలి అన్నారు. ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా యుపిసిహెచ్ మధర్ దెరిస్సా కాలనీలో ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ వారు నిర్వహించారు.అంగన్వాడి కేంద్రం నందు అందించే పోషకాహారాన్ని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక నిలువబడి వంటకాలను స్టాల్ నందు ప్రదర్శించడం జరిగింది.దీని 38వ వార్డు కౌన్సిలర్ జంగా సుజాత ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్స్ కవిత,నాగలక్ష్మి, జతిన్ దేవి, సూపర్వైజర్ ఎన్. హనుమాయమ్మ,తోపాటు అంగన్వాడి ఉపాధ్యాయులు బి.శ్రీదేవి భాయి,యు.లక్ష్మి,కె. రోజ్ మేరీ, ఆర్.రమాదేవి తోపాటు పలువురు పాల్గొన్నారు.



## కారంపూడి ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్ లో ప్రమాదవశాత్తు 33 కెవి విద్యుత్ వైర్ తగిలి చెరుకూరి. వెంకటకోటయ్య మృతి



**కారంపూడి సెప్టెంబర్ 28 లక్ష్యం న్యూస్**
కారంపూడి ఇందిరాగాంధీబొమ్మ సెంటర్ లో కూలి పనులు చేసుకొని జీవనం సాగించే చెరుకూరి. వెంకటకోటయ్య అనే వ్యక్తి 33 కె. వి పెద్ద లైన్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన కారంపూడిలోని ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్ లో ఆదివారం చోటు చేసుకుంది. వెంకటకోటయ్య ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్ లోని ఒక ఇంటి వద్దకు చెట్లు కొట్టె పనికి వెళ్లి చెట్టు కొమ్మ కొడుటుండగా ఆ కొమ్మ పెద్ద లైన్ పై పడి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మరణించాడు. వెంకటకోటయ్యకు భార్య ఇద్దరు పిల్లలు.

## కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సెప్టెంబర్ 28 (లక్ష్యం న్యూస్)**
మండలంలోని కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ప్రజలను తహసీల్దార్ గోపాలకృష్ణ అప్రమత్తం చేశారు. ఆదివారం ఉదయం ఇన్ఫ్లో 5,35,000 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 5,35,000 క్యూసెక్కులుగా అధికారులు తెలిపారు. నీటి మట్టం రెండో ప్రమాద హెచ్చరికకు దగ్గరగా ఉండటంతో, లంక గ్రామాల పొలాల్లోకి రైతులు వెళ్ళవద్దు అని హెచ్చరిస్తూ, లంక గ్రామాల ప్రజలు చేపల వేటకు వెళ్ళడం లేదా నీటి ప్రవాహనికి దగ్గరగా వెళ్ళడం వంటి పనులు చేయవద్దు అని సూచించారు.



## ఎలాంటి సమస్య వచ్చినా అధికారులకు తెలపండి



**సెప్టెంబర్ 28 (లక్ష్యం న్యూస్)**
మండలంలోని కృష్ణనది పరివాహక ముంపు గ్రామాలను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం పరిశీలించారు. వరద ప్రవాహ తీవ్రంగా ఉండటంతో అధికారులను అప్రమత్తం చేశారు. మండల పరిధిలో గల లంక గ్రామాల ప్రజలు నీటి ప్రవాహం దగ్గరకి వెళ్ళటం వంటివి చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులను వరద పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## మాచర్ల వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.



**మాచర్ల సెప్టెంబర్ 28 ఆదివారం ( లక్ష్యం న్యూస్ )**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పడే కష్టాలను బాధలను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరచవచ్చు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నాయకులు అధికారులు పెట్టే ఇబ్బందులను ఈ డిజిటల్ బుక్ లో పందుపరిస్తే రేపు జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు ట్రాన్స్ఫర్ లేదా రిటైర్డ్ అయిన సరే వదిలే ప్రసక్తి లేకుండా న్యాయపరంగా శిక్షించే విధంగా జగన్మోహన్ రెడ్డి. చర్యలు తీసుకోవటానికి ఈ డిజిటల్ బుక్ ఎంతగానో దోహదపడుతుందని. ప్రజలకోసం పోరాడుతూ కూటమి ప్రభుత్వం నుంచి వేధింపులకు గురైన వైయస్ఆర్ సీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం. ఎవరికి ఏ కష్టం వచ్చినా డిజిటల్ బుక్ లో నమోదు చేయండి.. మీ తరఫున పార్టీ నిలబడుతుంది.. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడతామని రామకృష్ణారెడ్డి అన్నారు,

# 8 లక్షల క్యూసెక్కులు పెరిగితే పంటలకు భారీ నష్టం



**సెప్టెంబర్ 27 (లక్ష్యం న్యూస్)**
మండలంలోని కృష్ణ నది పరివాహక ప్రాంతంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈరోజు సాయంత్రానికి 7 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు వెల్లడించారు. నేటి ప్రవాహం 8 లక్షల క్యూసెక్కులకు పెరిగితే పంటలకు భారీ నష్టం సంభవించే అవకాశం ఉందని, ఆ పరిస్థితి తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ప్రయవేక్షిస్తుందని ఆయన మీడియాతో అన్నారు.


# ప్రధాని నిర్వహిస్తున్న “మన్ కీ బాత్” కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు

**చిలకలూరిపేట సెప్టెంబర్ 28 లక్ష్యంన్యూస్**



పట్టణం లోని 157 వ బూత్ లో ప్రధాని నరేంద్ర మోదీ “మన్ కీ బాత్ “ 126 వ ఎపిసోడ్ కార్యక్రమని అసెంబ్లీ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, పట్టణ ఉపాధ్యక్షులు దండ వెంకట శ్రీనివాస్ కుమార్, పట్టణమాజీ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం, నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు ఆల శివకోటి రెడ్డి, శివ, కోటేశ్వరరావు, మారుతి, ముసలయ్య, హరిబాబు, తదితరులు పాల్గొని మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.

# వైఎస్ఆర్సిపి డిజిటల్ బుక్ లో విడుదల రజినిపై ఫిర్యాదు చేసిన రావు సుబ్రహ్మణ్యం




NavataramParty office attacked Ysrcp minister vidadala Rajini followers
#PdUVZshvzZ7WUgBYAyDs

15-04-2022,16-04-2022 నవతరం పార్టీ కార్యాలయం పైన, నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ఇంటి పైన, కారు పైన వైస్సార్సీపీ మంత్రి విడదల రజిని దాడి చేయించారు. ఆమె పైన ఎటువంటి చర్యలు లేవు. దయచేసి జగన్ గారు డిజిటల్ బుక్ లో నా పిర్యాదు స్వీకరించి వారిపై చర్యలు తీసుకోవాలి అని కోరుకుంటున్నాను.. రావు సుబ్రహ్మణ్యం, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు

టికెట్ సంఖ్య: #PdUVZshvzZ7WUgBYAyDs

స్థితి: open

ప్రాధాన్యత: medium

వర్గం: Trespassing

సృష్టించిన తేదీ: 28/09/2025, 14:06:09

నవీకరించిన తేదీ: 28/09/2025, 14:06:24

SLA గడువు: 03/10/2025, 14:06:09

ఎస్కలేషన్ స్థాయి: 0

స్థానం: Chilakaluripet, Chilakaluripet, Chilakaluripet, Palnadu

పూర్తి పేరు: Ravu Subrahmanyam

ఫోన్: 9059514700

ఎవరి మీద ఫిర్యాదు: Vidadala Rajini /Minister Ysrcp Leader

ప్రత్యక్ష స్థానం పేరు: Chilakaluripet, చిలకలూరిపేట, పల్నాడు, Andhra Pradesh, 522616, India

ప్రత్యక్ష స్థానం: lat 16.092329, lng 80.1705908 (±100m)

అటాచ్మెంట్లు: 4 file(s)

**చిలకలూరిపేట సెప్టెంబర్ 28 లక్ష్యంన్యూస్**
వైస్సార్సీపీ డిజిటల్ బుక్ లో విడదల రజిని పైన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఫిర్యాదు చేశారు. 2022 లో నవతరం పార్టీ కార్యాలయం పైన, తన ఇంటి పైన, కారు పైన అప్పటి మంత్రి, వైస్సార్సీపీ నేత, వైసీపీ చిలకలూరిపేట ఇంచార్జి విడదల రజిని దాడి చేయించారని తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలి అని రావు సుబ్రహ్మణ్యం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి డిజిటల్ బుక్ ద్వారా 28-09-2025 మధ్యాహ్నం ఫిర్యాదు చేశారు.డిజిటల్ బుక్ ద్వారా వచ్చిన టికెట్ ను మీడియాకు విడుదల చేశారు.డిజిటల్ బుక్ ద్వారా తనకు న్యాయం జరిగితే జగన్ చెప్పినట్లుగా వైస్సార్సీపీ కార్యకర్తలకు కూడా న్యాయం జరుగుతుంది అని నమ్మకం కలుగుతుంది అన్నారు.

# చిన్నారి నవీన్ ను ఆశీర్వదించిన ప్రతిపాటి పుల్లారావు



**యడ్లపాడు సెప్టెంబర్ 28 లక్ష్యం న్యూస్**
తిమ్మాపురం గ్రామంలో కొరివి మధుబాబు కుమారుడు చిరంజీవి నవీన్ నూతన వస్త్ర బహుకరణ వేడుకకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై, వారిని ఆశీర్వాదించరు. ఈ కార్యక్రమంలో షేక్ కరీముల్లా, కామినేని సాయిబాబా, మద్దూరి వీరారెడ్డి, కందిమళ్ళ రఘురామరావు, కందుల రమణ, పిల్లి కోటేశ్వరరావు, చంద్రు బ్రహ్మయ్య, పిల్లి స్టిఫెన్, పావులూరి పిచ్చయ్య, పుల్లగూర రాజేష్,జగర్లమూడి శ్రీను, పుల్లగూర అనిల్, సునీల్, సౌర్యులు, సుబ్బారావు, కొరివి ప్రసాద్, కోడిరెక్క కోటిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్ ను ఆవిష్కరించిన పిన్నెల్లి




డిజిటల్ బుక్ ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మాచర్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, వైయస్సార్సీపి పలనాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిన్నెల్లి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పడే కష్టాలు, బాధలను పొందుపరిచేందుకు డిజిటల్ బుక్ దోహదపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తమ ఇబ్బందులను డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు తమ గుండె పై దృష్టి పెట్టాలి

**లక్ష్యం గుంటూరు**
హృదయ సంబంధ వ్యాధులు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన వ్యాధులలో ఒకటని, ప్రతి ఒక్కరు తమ గుండెపై దృష్టి పెట్టాలని ప్రముఖ కార్డియాలజిస్ట్, లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ రాఘవ శర్మ తెలిపారు. ఆదివారం లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో సెప్టెంబర్ 29న హార్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే జరుగుతున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు గుండె జబ్బులే ప్రధమ కారణమన్నారు. ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా లక్షలాది ప్రాణాలను రక్షించకోవచ్చని తెలిపారు. గత దశాబ్దంలోనే కార్డియోవాస్క్యులర్ డిసీజ్ వలన మరణాలు దాదాపు రెండింతలయ్యాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 2.05 కోట్లకు పైగా మరణాలు గుండె సంబంధిత వ్యాధుల వలన సంభవిస్తున్నాయన్నారు. వీటిలో 80% వరకు మరణాలను ముందస్తు పరీక్షలు, సకాలంలో వైద్యం, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం ద్వారా



వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మాట్లాడుతున్న లలిత సూపర్ స్పెషాలిటీ అధినేత డాక్టర్ రాఘవ శర్మ

నివారించవచ్చు అని తెలిపారు. భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని, నమోదవుతున్న మొత్తం మరణాల్లో 27% గుండె సంబంధిత వ్యాధులవల్లే జరుగుతున్నాయన్నారు. తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం, ప్రతి 1 లక్ష జనాభాకి 272 మంది గుండె వ్యాధులతో మరణిస్తున్నారని,ప్రతి ఒక్కరూ గుండెజబ్బుల హెచ్చరిక సంకేతాలను గుర్తించి, క్రమం తప్పకుండ వైద్య పరీక్షలు చేయించుకుంటూ, రోజూ వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తపోటు, షుగరు, కొలెస్ట్రాల్‌ను కాలానుగుణంగా సంవత్సరానికి ఒకసారి పరీక్షించుకోవాలన్నారు. ప్రతిరోజు కనీసం 30 నిమిషాలు మితమైన వ్యాయామం చేయాలన్నారు. ధూమపానం మానుకోవాలని, ఒత్తిడిని నియంత్రించాలన్నారు.ఛాతి నొప్పి, ఆయాసం, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి హెచ్చరిక సంకేతాలను గుర్తించి వెంటనే వైద్య సహాయం పొందాలని తెలిపారు. ప్రతి సంవత్సరం వరల్డ్ హార్ట్ డే రోజున ఒక కొత్త నినాదం ఇస్తామన్నారు. ఈసారి నినాదం ప్రతి గుండె చప్పుడు విలువైనదేనని, గుండెపై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో విలేకరులకు హెల్త్ కార్డుల పంపిణీ






జర్నలిస్టులకు హెల్త్ కార్డ్స్ పంపిణీ చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే సభ్యులు



**సత్తెనపల్లి,సెప్టెంబర్ 28(లక్ష్యం న్యూస్):**
సత్తెనపల్లి పట్టణంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రముఖ సూపర్ స్పెషాలిటీ లలిత హాస్పిటల్ వారు డాక్టర్ రాఘవా శర్మ, డాక్టర్ విజయ, జనరల్ మేనేజర్ జి సురేష్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన విలేకరులకు హెల్త్ కార్డుల కార్యక్రమం కార్తికేయ రెసిడెన్సిలో నిర్వహించారు.ఈ సభ కార్యక్రమానికి యస్.కె.సైదా(ఆంధ్రప్రభ) అధ్యక్షత వహించగా సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల విలేకరులందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విద్యా ధరణీ మురళి మాట్లాడుతూ.. మీడియా సంఘాల్లో చాలా సంఘాలు ఉన్నాయి కానీ రాష్ట్రవ్యాప్తంగా విలేకరుల సంక్షేమం కోసం పోరాడుతుంది ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని, చాలామంది పనిచేశారు కానీ ఈసారి ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో విలేకరులకు హెల్త్ కార్డులు అందజేశారని, అక్రిడేషన్ ఉన్నా లేకపోయినా వారు చేసే మీడియా గుర్తింపు కార్డుతో చిన్న పెద్ద తేడా లేకుండా అందరికీ హెల్త్ కార్డులు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా యూనియన్ అధ్యక్షులు కె రాంబాబు, గుంటూరు టౌన్ అధ్యక్షులు కె వెంకయ్య,పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.వి.ఆర్.కె భువనేశ్వర్ రావు,ప్రధాన కార్యదర్శి పుల్లం శెట్టి నాగరాజు, జాయింట్ సెక్రెటరీ దాసరి విజయబెన్ని బాబు, ఎం రాంబాబు, లలితా హాస్పిటల్ సిబ్బంది టి కుమార్ బాబు, కె.పి తరుణ్ సింగ్, సత్తెనపల్లి యూనియన్ నాయకులు కె శ్రీనివాస్, వి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు..

# “చంద్రబాబు అక్రమ వసూళ్లకు రెగ్యులేటరీ కమీషన్ కళ్లెం” - కాకాణి

- ఈఆర్సీ నిర్ణయం ప్రభుత్వానికి చెంపపెట్టు
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజం
- నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి
- ఏపీఈఆర్‌సీ అనుమతి లేకుండా విద్యుత్ చార్జీల రూపంలో దోపిడీ
- విద్యుత్ బిల్లుల పేరుతో దోచుకున్న ప్రజల సొమ్మునే తిరిగిస్తున్నారు
- ప్రజలకు చంద్రబాబు మేలు చేసినట్టు ఎల్లో మీడియాలో కలరింగ్
- విద్యుత్ చార్జీలు పెంచనని ఎన్నికల్లో చెప్పి, ఏడాదిలో రూ. 19 వేల కోట్లు పెంచేశాడు
- పైగా అనుమతికి మించి ప్రజలపై భారం మోపి ఏపీఈఆర్‌సీతో తిట్లు తిన్నాడు
- చంద్రబాబు మోసాలను వివరించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**28.09.2025 నెల్లూరు. (లక్ష్యం ప్రతినిధి )**
తన అనుమతి లేకుండా విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపినందుకు ప్రభుత్వానికి ఏపీఈఆర్సీ తలంటితే సిగ్గుపడాల్సిందిపోయి.. ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ చార్జీలను తగ్గిస్తున్నట్లుగా ఎల్లో మీడియా ద్వారా చంద్రబాబు ప్రచారం చేసుకోవడం ఆయన దివాలాకోరుతనంకు నిదర్శనమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూడౌన్ వల్ల వినియోగదారులకు వెనక్కివ్వాల్సిన రూ.923.55 కోట్లను తాను ఎందో ఉదారంగా తగ్గిస్తున్నట్లు చెప్పుకోవడానికి సిగ్గులేదా అని ప్రశ్నించారు. నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను తగ్గిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిందే కాకుండా, సీఎం అయిన ఏడాదిలోనే ప్రజలపై చంద్రబాబు రూ.19 వేల కోట్ల విద్యుత్ భారం మోపాడని ధ్వజమెత్తారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

## కూటమి ప్రభుత్వానికి ఏపీఈఆర్సీ మొట్టికాయలు

కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తంలో రూ.923.55 కోట్లను ప్రజలకు వెనక్కి ఇవ్వాలని ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) డిస్కంలను ఆదేశించింది. తమ అనుమతి లేకుండా విద్యుత్ చార్జీల రూపంలో ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేయడంతో ఏపీ ఈఆర్సీ మొట్టికాయలు వేసింది. దీంతో ప్రభుత్వం వెనక్కి ఇచ్చి తీరాల్సిన పరిస్థితి ఎదురైంది. కానీ అక్రమంగా దోచుకున్న డబ్బును వెనక్కి ఇవ్వడం కూడా ప్రజలకు మేలు చేస్తున్నట్టు ఎల్లో మీడియాలో కలరింగ్ ఇచ్చుకోవడం సిగ్గుపడాల్సిన అంశం. ట్రూ అప్ చార్జీలపై విచారణ జరిపిన విద్యుత్ నియంత్రణ మండలి డిస్కంలు చెప్పిన లెక్కలు, కొనుగోలు వ్యయంలో భారీ వ్యత్యాసం గుర్తించి క్రమంగా వసూలు చేసిన మొత్తంలో రూ.923.55 కోట్లను ప్రజలకు వెనక్కి ఇవ్వాలని ఆదేశించింది. అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు పెంచనని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఏడాదిలోనే విద్యుత్ రూ.19వేల కోట్లు చార్జీలు పెంచడమే కాకుండా ఏపీ ఈఆర్సీ అనుమతి కూడా తీసుకోలేదు. విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి మాట తప్పిన కూటమి ప్రభుత్వం ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. దోచుకున్న సొమ్మును తిరిగివ్వాలని విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశిస్తే దానికి ఎల్లో మీడియా రంగులద్ది చంద్రబాబుని జాకీలతో పైకి లేపుతోంది. వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ విద్యుత్ చార్జీలు పెంచి ట్రూఅప్ చార్జీలు వసూలు చేయడం తప్ప, చార్జీలు తగ్గించి ట్రూ డౌన్ చేయడం లేదని, నేడు చంద్రబాబు హయాంలో ట్రూ డౌన్ చేస్తున్నట్టు గొప్ప ఘనతగా ఎల్లో మీడియా ప్రచారం చేస్తోంది. వైయస్సార్సీపీ హయాంలో ఏనాడూ ఏపీ ఈఆర్సీ నిబంధనలను అతిక్రమించి ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపనేలేదు. ప్రజల నుంచి ఒక్క రూపాయి కూడా లాక్కోవాలని ఆలోచించలేదు కాబట్టే చంద్రబాబులా మొట్టికాయలు తినలేదు. తప్పు చేసి అడ్డంగా దొరికిపోయి కూడా చంద్రబాబు ప్రజలకు మేలు చేస్తున్నాడని నమ్మించాలనుకోవడం దారుణం.

## రూ.2,758.76 కోట్లు ప్రతిపాదిస్తే రూ.1,863.64 కోట్లకే అనుమతి

2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.2,758.76 కోట్లు ఇంధన, విద్యుత్ కొనుగోలు సర్దుబాటు (ట్రూ అప్) చార్జీలను డిస్కంలు ఈ ఏడాది జూలైలో ప్రతిపాదించాయి. ఇందుకు ఏపీఈఆర్సీ నుంచి అనుమతి కోరగా వీటిపై విచారణ జరిపిన ఏపీ ఈఆర్సీ డిస్కంలు చెప్పిన లెక్కలు, విద్యుత్ కొనుగోలు వ్యయంలో భారీ వ్యత్యాసాన్ని గుర్తించింది. డిస్కంలు అడిగిన దానికి యథాతథంగా ఆమోదం తెలపకుండా రూ.895.12 కోట్లు తగ్గించి.. రూ.1,863.64 కోట్లకు మాత్రమే అనుమతినిచ్చింది. అలాగే గత ప్రభుత్వం బహిరంగ మార్కెట్‌లో విద్యుత్‌ను అధిక ధరలకు కొనుగోలు చేసిందంటూ తప్పుడు ప్రచారం చేసిన కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఏపీ ఈఆర్సీ అనుమతించిన దానికి మించిన ధరకు విద్యుత్ కొనుగోలు చేసింది. ఏపీ ఈఆర్సీ యూనిట్‌కు రూ.5.27కు కొనమని చెబితే.. ఈపీడీసీఎల్ యూనిట్ రూ.5.84 చొప్పున, సీపీడీసీఎల్ రూ.5.86 చొప్పున, ఎస్పీడీసీఎల్ యూనిట్ రూ.5.89 వెచ్చించి విద్యుత్ కొన్నట్టు ప్రతిపాదనలో తెలిపాయి. విద్యుత్ కొనుగోలు ఖర్చు కూడా రూ.34,517 కోట్లకు అనుమతి ఉంటే.. రూ.45,476 కోట్లు వెచ్చించామని డిస్కంలు చెప్పాయి. ఇందులో రూ.44,624 కోట్లకు ఏపీ ఈఆర్సీ ఆమోదం తెలిపింది. కాగా.. ప్రసార, పంపిణీ (ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్) నష్టాలు 10.17 శాతమని డిస్కంలు ప్రతిపాదిస్తే ఈఆర్సీ మాత్రం 9.87 శాతానికే అంగీకరించింది.

## యూనిట్ పై 40 పైసలు అదనంగా వసూలు

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతి నెలా యూనిట్‌కు రూ.0.40 పైసలు చొప్పున అదనంగా డిస్కంలు వసూలు చేశాయి. ఇందులో ఎస్పీడీసీఎల్ రూ.1,106.56 కోట్లు, సీపీడీసీఎల్ రూ.614.86 కోట్లు, ఈపీడీసీఎల్ రూ.1,065.76 కోట్ల చొప్పున ఇప్పటికే రూ.2,787.18 కోట్లు వసూలు చేసేశాయి. ఈ మొత్తం నుంచి అనుమతించిన రూ.1,863.64 కోట్లు పోగా.. మిగిలిన రూ.923.55 కోట్లను ఈ ఏడాది నవంబర్ నెల బిల్లు నుంచి ట్రూ డౌన్ చేయాలని ఈఆర్సీ ఆదేశించింది. అంటే ఇప్పటికే ప్రజల నుంచి వసూలు చేయాల్సిన దానికంటే అదనంగా వసూలు చేశారని, దానిని 12 సమాన వాయిదాల్లో ప్రతి నెలా విద్యుత్ బిల్లుల్లో యూనిట్‌కు రూ.0.13 పైసల చొప్పున సర్దుబాటు చేయాలని అదేశించింది. ఈఆర్సీ నిర్ణయం ప్రభుత్వానికి చెంపపెట్టు. 2024 నవంబర్ బిల్లు నుంచే రూ.6,072.86 కోట్ల భారాన్ని వసూలు చేస్తుండగా.. ఈ ఏడాది జనవరి బిల్లు నుంచి మరో రూ.9,412.50 కోట్ల అదనపు భారం మోపింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారులకు ఇచ్చే బిల్లుల్లో యూనిట్‌కు రూ.0.40 చొప్పున అదనంగా వసూలు చేయడం ఏడాది ప్రారంభంలోనే మొదలు పెట్టారు. అలా ఈ ఏడాది మార్చి వరకూ జనం డబ్బును అదనపు చార్జీల పేరుతో దోచేశారు.

# కవి చక్రవర్తి గుర్రం జాషువా

**లక్ష్యం గుంటూరు**
సమాజ సంస్కరణకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకుని అసమానతలపై గళమెత్తిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని గుంటూరు జిల్లా యాదవ సంఘ అధ్యక్షులు తాళ్ళ నాగరాజు యాదవ్ తెలిపారు. ఆదివారం అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా అని తెలిపారు. అనేక అవమానాలు ఎదుర్కొన్న ఆయన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని అప్పటి మూఢాచారాలపై తిరగబడ్డాడని గుర్తు చేశారు. ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందిన మహాకవి చక్రవర్తిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు పేరయ్య యాదవ్, పెద్ద బోయిన బాలయ్య యాదవ్, బీసీ సంఘ నేతలు, జిల్లా యాదవ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు




గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

# శ్రీ మహా చండీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించడానికి భక్తులతో పోటెత్తిన విజయవాడ

**ఇంద్రకీలాద్రి, లక్ష్యం న్యూస్**

ఆదివారం ఆశ్వీజ శుద్ధషష్టి శ్రీ మహా చండీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించడానికి భక్తులు ఇంద్రకీలాద్రి కి పోటెత్తారు. ఉదయం 3 గంటల నుంచి భక్త సందోహం తాకిడి పెరిగింది. ఈరోజు భక్త జన సందోహం ఎక్కువగా ఉంటుందని ఊహించిన ఆలయ అధికారులు ఇంద్రకీలాద్రిస్తున్న అధికారులతో సమన్వయం చేసుకోవడంతో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా దర్శనం భక్తులు చేసుకుంటున్నారు. ముఖ్యంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ పోలీస్, నగర పాలక సంస్థ, రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ముక్తజనాలకు అవసరమైన వసతులు కల్పన ఎక్కడ రాగి పడకుండా ఏర్పాటు చేయుట విశేషం, సాధారణ భక్తులకు ఎక్కడ ఇటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు. సోమవారం 3 నక్షత్రం రావడంతో దర్శనం కోసం వచ్చే భక్తుల సంఖ్య బాగా పెరిగే అవకాశం



ప్రమాదకరంగా ప్రవహిస్తున్న నదిని పరిశీలిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

ఉన్నందున అందుకు అధికారులు సన్నద్ధం అయ్యారు. అక్టోబర్ రెండో తేదీ వరకు జరగనున్న ఉత్సవాలు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయతో పనిచేసి దేవాలయానికి విచ్చేసిన ప్రతి భక్తులు సంతృప్తిగా దర్శనం చేసుకునే విధంగా అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. దసరా నవరాత్రుల్లో ఏడవ రోజు మహా చండీ దేవి అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారిని మధ్యాహ్నానికి సుమారు 78,248 మొండి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

- కృష్ణమ్మకు వరద తాకిడి. రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నీటిపారుదల శాఖ అధికారులు.
- నదిలోకి భక్తులు వెళ్లకుండా రెండు అంచల భద్రతను ఏర్పాటు చేసిన ఆలయ అధికారులు.
- అన్ని ముందు జాగ్రత్తలు తీసుకున్న జిల్లా యంత్రాంగం .
- భక్తులు సహకరించాలి స్నానానికి ఎవరూ నదిలోకి దిగవద్దు అని అధికారులు హెచ్చరిక
- జల్లు స్నానాలు మాత్రమే ఆచరించాలి అనీ,చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి: కలెక్టర్ లక్ష్మీశ
- సెక్టార్ల అధికారులు, సిబ్బంది చేస్తున్న సూచనలను పాటించాలి: కలెక్టర్ లక్ష్మీశ భక్తులకు విజ్ఞప్తి చేశారు


# కాళరాత్రి అలంకారంలో అమ్మవారు
# గజవాహనసేవ పై స్వామి అమ్మవారు

**శ్రీశైలం లక్ష్యం న్యూస్:**

దసరా మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజైన ఆదివారం నాడు అమ్మవారికి ప్రాత:కాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్ఠానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్ఠానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి. అదేవిధంగా రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి. అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీ హోమం జరిపించబడ్డాయి. రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు జరిగాయి.

### కుమారీ పూజ

దసరామహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారీ పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారిపూజ నవరాత్రి



ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం ప్రకారం జరిపించారు.

### కాళరాత్రి అలంకారంలో

ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని కాళరాత్రి స్వరూపంలో అలంకరింపజేయడం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. నవదుర్గ స్వరూపాలలో ఏడవ రూపం ఈ కాళరాత్రి. ఈ దేవి నల్లటి దేహఛాయతో జుట్టు విరియబోసుకొని పెడబొబ్బ నవ్వులతో రౌద్రరూపములో ఉంటుంది. ఈ దేవి చతుర్భుజాలను కలిగి ఉండి, కుడివైపున అభయహస్తం, వరద ముద్రను, ఎడమవైపు ఖడ్గము, లోహకంటకాన్ని ధరించి ఉంటుంది. కాళరాత్రి స్వరూపం చూడటానికి రౌద్రంగా ఉన్నప్పటికీ ఈమె ఎల్లప్పుడూ శుభ ఫలితాలనే ఇస్తుంది. అందుకే ఈమెను శుభంకరి అని కూడా పిలుస్తారు. దసరా మహోత్సవాలలో ఏడవనాడు కాళరాత్రిదేవిని పూజించాలని చెప్పబడింది. కాళరాత్రి దేవి దుష్ట శక్తులను నాశనం చేస్తుంది. ఈ దేవిని కేవలం స్మరించనంత మాత్రమే భూత, ప్రేత, పిశాచాదులు భయపడి పారిపోతాయని, ఈ దేవిని ఆరాధించడం వలన భయాలనేవేవి ఉండవని, సర్వదా సాధకుడు భయదూరుడవుతాడని భక్తుల విశ్వాసం.

### గజవాహనసేవ లో

ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా గజవాహనసేవ జరిపించబడింది. ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, గజవాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి.

# శాసనమండలిలో ప్రజల గొంతుకగా వైయస్ఆర్‌సీపీ పోరాటం

(మొదటిపేజీ తరువాయి )

ఎంత మేరకు యూరియా అవసరం అవుతుందో కనీసం పరిజ్ఞానం లేని పాలన సాగిస్తున్నారు. ఇది రైతులను ఆదుకునే ప్రభుత్వం కాదు, రైతులను ముంచే ప్రభుత్వం. వ్యవసాయం దండుగ కాదు, వ్యవసాయం పండుగ అనే రీతిలో వైయస్ జగన్ గారి గత పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు. ఏ పంటకు మద్దతుధర లేకపోయినా ప్రభుత్వపరంగా ఆదుకున్న పరిస్థితి నాడు ఉంది. నేడు చంద్రబాబు పాలనలో పండించిన పంటలకు రేటు లేక, రోడ్లపైన పారబోసి వెళ్ళిపోతున్నారు. అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇలాంటి పరిస్తితిని చక్కదిద్దేబదులు రైతులు చాలా సంతోషంగా ఉన్నారని, అన్నదాత సుఖీభవ అందరికీ అందిందని, రైతుల పంటకు మంచి ధరలు లభిస్తున్నాయని, ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేస్తున్నామని పచ్చి అబద్దాలు చట్టసభల్లో మాట్లాడారు. అబద్దాలతో రైతులను మోసం చేశారు. మిర్చి, పత్తి, పెసలు, ఉల్లి, టమాటా ఇలా ఏ పంటకూ కనీస ధరలు లేక రైతులు కన్నీరు పెడుతున్నారు. కానీ రైతులు సంతోషంగా ఉన్నారని చెబుతున్న నీచమైన ప్రభుత్వమిది.

## సిగ్గులేకుండా మెడికల్ కాలేజీల అమ్మకంపై సమర్ధన

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కావాల్సిన వారికి అమ్ముకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను సీఎం, వైద్యశాఖ మంత్రులు సమర్థించుకుంటున్నారు. విద్యా, వైద్యాలను ప్రభుత్వరంగంలో అందించాల్సిన బాధ్యత నుంచి, ప్రైవేటీకరించేందుకు తెగబడిన సీఎం చంద్రబాబు సిగ్గులేకుండా తాము ప్రజల మేలు కోసమే ఇది చేస్తున్నామని పచ్చి అబద్దాలు మాట్లాడారు. వైయస్ జగన్ గారు చరిత్రలో మొట్టమొదటి సారిగా పదిహేడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను, దానికి అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను తీసుకువచ్చి, ఈ రాష్ట్రంలో విద్యా, వైద్యంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఏకంగా అయిదు మెడికల్ కాలేజీలను ఆయనే సీఎంగా ప్రారంభించి, తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు. మరో కాలేజీ కూడా గత ఏడాది నిర్మాణం పూర్తయ్యి, తరగతులు ప్రారంభమయ్యాయి. మిగిలిన కాలేజీలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా, నాబార్డ్, కేంద్ర ప్రత్యేక ఆర్థిక చేయూతలను టైఅప్ చేశారు. వాటిని పూర్తి చేయడం చేతకాని ఈ ప్రభుత్వం, ప్రైవేటుకు అమ్ముకునేందుకు తెగబడింది. పైగా పీపీపీ అంటే తమ తాబేదార్లకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అమ్మేసుకోవడం కాదని, ఎంతో ముందుచూపుతో ప్రైవేటువారికి కట్టబెడుతున్నామంటూ సిగ్గులేకుండా సమర్థించుకున్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం రెండుశాతం అంటే రూ.6వేల కోట్లు ఖర్చు చేస్తే ప్రభుత్వ మెడికల్ కాలేజీలన్నీ పూర్తయ్యేవి. ఇప్పటికే రూ.2 లక్షల కోట్లు అప్పులు తెచ్చిన కూటమి ప్రభుత్వానికి అందులో కొంతైనా ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు కేటాయించాలనే ఆలోచనే రాలేదు. చంద్రబాబు హయాంలో రాష్ట్రాలకు కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తామని కేంద్రం ప్రకటిస్తే, ఒక్క కాలేజీని అయినా తీసుకురావాలనే ఆలోచన కూడా చంద్రబాబు చేయలేదు. వైయస్ జగన్ చేస్తే దానిని కూడా నిర్వీర్యం చేస్తున్నాడు. విద్యా, వైద్యాన్ని ఎలా అమ్ముకోవాలని, దాని నుంచి ఎలా జేబులు నింపుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యం. కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేయడమే ఆయన పని. ఇదే విషయాన్ని ప్రజల్లోకి వచ్చి ప్రైవేటీకరణ మంచిదని చెబితే చంద్రబాబును ప్రజలు చెప్పులతో కొడతారు. దీనిని చట్టసభల్లో మేం నిలదీస్తే అర్థం లేకుండా సమర్థించుకునే యత్నం చేశారు.

## సూపర్ సిక్స్ అమలు చేసేశామంటూ వంచన

సూపర్ సిక్స్ గురించి శాసనమండలిలో ఆరుగురు మంత్రులు మాట్లాడారు. వారికి ఈ సూపర్ సిక్స్, సూపర్ ఫ్లాప్ అని తెలుసు. అయినా ప్రభుత్వాన్ని సమర్థించుకునేందుకు సిగ్గుపడుతూనే మాట్లాడారు. కనీసం వారిచ్చిన ఆరు హామీల్లో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వమిది. ఇప్పటికే ప్రజలు సూపర్ సిక్స్ అమలుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అమలు చేయని పథకాలను కూడా చేసేశామని చెప్పుకోవడానికి తమకే ఇబ్బందిగా ఉందని లాబీల్లో టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలే వాపోయారు.

### అప్పులపై అబద్దాలు... లిఖితపూర్వక సమాధానంతో దొరికిపోయారు

అప్పుల గురించి ఆర్థికశాఖ మంత్రి చట్టసభల్లో మాట్లాడుతూ గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం అయిదేళ్ళకాలంలో చేసిన అప్పులు రూ. 3.70 లక్షల కోట్లు అని లిఖిత పూర్వకంగా సమధానం ఇచ్చారు. సభ బయట మాత్రం కూటమి నేతలు గత ప్రభుత్వం రూ.14 లక్షల కోట్లు అప్పులు చేసిందంటూ సిగ్గులేకుండా అబద్దాలు చెబుతున్నారు. చంద్రబాబు, పవన్, లోకేష్, పయ్యావులు కూడా ఇలాగే అబద్దాలు చెబుతున్నారు. చివరికి గవర్నర్ ప్రసంగంలో కూడా రూ.10 లక్షల కోట్లు అంటూ చెప్పించారు. కూటమి పెద్దలు చెబుతున్న అప్పుల లెక్కలపైనే వారికే ఒక అవగాహన లేదు. నిత్యం గాలి మాటలు మాట్లాడుతున్నారు. అప్పులపై శాసనమండలిలో మేం నిలదీస్తే, శాసనసభలో మేం ఇచ్చిన సమాధానంను, మండలిలో చర్చించకూడదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట మార్చే ప్రయత్నం చేశారు. జీఎస్టీ 2.0 వచ్చిన తరువాత రూ.8 వేల కోట్ల మేర రాష్ట్ర ఆదాయం తగ్గుతోంది, ఈ మొత్తాన్ని భర్తీ చేసే విధంగా కేంద్రాన్ని కోరాలని మేం సూచిస్తే, దానికీ కూటమి ప్రభుత్వం స్పందించలేదు. కానీ పక్కన ఉన్న తెలంగాణ, కర్ణాటక సీఎంలు దీనిపై కేంద్రాన్ని అడిగారు, వీరు మాత్రం అడగలేమంటూ తప్పించుకున్నారు.

## స్టీల్‌ప్లాంట్ పరిరక్షణపై చిత్తశుద్ది లేదు

స్టీల్‌ప్లాంట్ పై శాసనమండలిలో ఒక తీర్మాన్ని పెడుతున్నామని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. మీ తీర్మానంతో పాటు మేం ప్రతిపాదించే తీర్మానంను కూడా పెట్టాలని వైయస్ఆర్‌సీపీగా కోరాం. రెండింటినీ కలిపి ఒకే తీర్మానంగా చేసి, ఆమోదించుకుందామని అడిగాం. ప్రైవేటీకరణకు పూర్తిగా వ్యతిరేకం, స్టీల్ ప్లాంట్ పూర్తిగా ప్రభుత్వపరిధిలోనే ఉండాలి, కేపిటల్ మైన్స్ స్టీల్‌ప్లాంట్ పరిధిలో ఉండాలి, డిజ్ఇన్వెస్ట్‌మెంట్ విషయంలో క్లారిటీ ఉండాలని సూచించాం. కానీ వాటిని తీర్మానంలో పెట్టేందుకు వారు సుముఖత వ్యక్తం చేయలేదు. నిజంగా స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే, మేం ప్రతిపాదించిన అంశాలను ఎందుకు అంగీకరించలేదు?

## నీచమైన బాషతో సభ గౌరవాన్ని దిగజార్చారు

వైయస్ఆర్‌సీపీ ప్రజాపక్షంగా శానమండలిలో తన గళాన్ని వినిపించింది. ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే, సమాధానం చెప్పలేకు పిచ్చిపిచ్చిగా మాట్లాడారు. చట్టసభల ఔచిత్యాన్ని దిగజార్చేలా కూటమి ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు తప్పతాగి సభలో వైయస జగన్ గారిపై నోరు పారేసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. ఒక రాష్ట్ర మాజీ సీఎంను ఏమాత్రం గౌరవం లేకుండా, సభ్యతా, సంస్కారాలు లేని మాటలతో ఒక తాగుబోతు ఎమ్మెల్యే నోటికి వచ్చినట్లు మాట్లాడారు. సినీనటుడు చిరంజీవి గురించి నిండుసభలో 'వాడు-వీడు' అంటూ కించపరిచేలా నోరుపారేసుకున్నాడు. ఇదేనా సభను నడిపించే తీరు. ఇక శాసనమండలిలో సాక్షాత్తు మండలి చైర్మన్‌కే ప్రోటోకాల్ విషయంలో గౌరవించకుండా అవమానించారు. శిలాఫలకాల మీద ఆయన పేరు లేకుండా కించపరిచారు. శాసనమండలి సభ్యుల సమావేశాలకు కూడా ఆయనకు కనీసం ఆహ్వానించలేదు. కేవలం ఒక దళిత నేత మండలి కౌన్సిల్ చైర్మన్ గా ఉండటాన్ని జీర్ణించుకోలేక ఇలాంటి అవమానాలు చేశారు. ఎన్ని అవాంతరాలు కల్పించినా వైయస్ఆర్‌సీపీ ప్రజల పక్షాన పోరాడింది. పరిశ్రమల గురించి ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాధానాలు ఇవ్వడం, సకలశాఖ మంత్రిగా తనను తాను చాటుకునేందుకు ప్రయత్నించారు

# శ్రీ సరస్వతి దేవి అలంకరణలో దర్శనం ఇవ్వనునా కనకదుర్గ అమ్మవారు.



**ఇంద్రకీలాద్రి, లక్ష్మి న్యూస్**

దసరా మహోత్సవములలో సోమవారం ఆశ్వీజ శుద్ధ సప్తమి మూలా నక్షత్రం శ్రీ సరస్వతి దేవి రూపంలో కనకదుర్గ అమ్మవారు దర్శనమిస్తారు. మూలా నక్షత్రం శ్రీ అమ్మవారి జన్మ నక్షత్రం. మహంకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతిగా శక్తి రూపాలతో దుష్ట సంహారం చేసిన శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో మూలా నక్షత్రం రోజున వాగ్దేవతా మూర్తి అయిన సరస్వతి అవతారంలో భక్తులు అనుగ్రహిస్తారు. సరస్వతి దేవిని సేవించడం వలన విద్యార్థిని విద్యార్థులు సర్వ విద్యార్థులలో విజయం పొందుతారు. మూలా నక్షత్రం నుండి విజయదశమి వరకు విశేష పుణ్యా దినాలుగా భావించి భక్తులు శ్రీ దుర్గామును ఆరాధిస్తారు. భక్త జనుల అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానజ్యోతిని వెలిగించే జ్ఞాన ప్రధాయిని శ్రీ సరస్వతి దేవి. శ్రీ సరస్వతి దేవి దర్శనం అఖిల విద్యాభ్యుదయ ప్రదాయికము.

# అమ్మవారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ
## ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్



**ఇంద్రకీలాద్రి, లక్ష్మణ్ న్యూస్**

ఇంద్రకీలాద్రి దసరా నవరాత్రులలో ఏడవ రోజైనా ఆదివారం శ్రీ మహా చండీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. విజయానంద్ దర్శించుకున్నారు. ప్రధాన కార్యదర్శి కి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వేదాశీర్వచనం చేయించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ సిఎస్ విజయానంద్ కు అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు.

## మూల నక్షత్రం రోజు భక్తులు స్వీయ నియంత్రణ పాటించాలి విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని).



**- అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు సకల సదుపాయాలు ఏర్పాటు**
**- సోమవారం ఎలాంటి పాసులకు అనుమతి లేదు**

ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ లో ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి

విజయవాడ : దుర్గామాత జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున ఇంద్రకీలాద్రిపై దేవస్థానానికి అమ్మవారి దర్శనం కోసం 1.75 లక్షల నుంచి రెండు లక్షల వరకు వచ్చే భక్తుల కోసం దేవస్థానం, అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని) అన్నారు. పార్లమెంటు సభ్యులు శివనాథ్ మీడియా పాయింట్లో మాట్లాడుతూ మూలా నక్షత్రం రోజున ఎటువంటి పాసులకు అనుమతి ఉండదని, స్వీయ నియంత్రణ పాటిస్తే సామాన్య భక్తులు సత్వరమే దర్శనం చేసుకోగలుగుతారన్నారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, దేవాదాయ శాఖ సంయుక్తంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నాయని తెలిపారు. సామాన్య భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వివిధ శాఖల అధికారులు నిరంతరం సమీక్షిస్తున్నారన్నారు. మూలా నక్షత్రం రోజున గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అమ్మను వేడుకున్నానన్నారు.

## గుర్రం జాషువాకు ఘన నివాళులర్పించిన డాక్టర్ భార్గవరెడ్డి



గుర్రం జాషువాకు నివాళులర్పిస్తున్న డాక్టర్ గజ్జల తదితరులు

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 28(లక్ష్యం న్యూస్):**

గుర్రం జాషువాకి నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల. నవయుగ కవి చక్రవర్తి,సంఘసంస్కర్త, రచయిత గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, పట్టణ,మండల, గ్రామ, వార్డు,పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO